ప్రజాజ్యోతి దినపత్రికకు
ప్రతి అక్షరం ప్రజల కోసం

# విలేకరులు కావలెను

ప్రజాజ్యోతి దినపత్రికకు మండలాల వారీగా అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

**కరీంనగర్:** కరీంనగర్ క్రైం, కరీంనగర్ కార్పొరేషన్, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్, ఇల్లందకుంట, గన్నేరువరం,

**పెద్దపల్లి:** పెద్దపల్లి క్రైం, పెద్దపల్లి టౌన్, జూలపల్లి, ఎలిగేడు, యైటింక్లయిన్ కాలనీ, ఓదెల, మంథని రూరల్.

**జగిత్యాల:** రాయికల్, గొల్లపల్లి, వెల్గటూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్.

**రాజన్న సిరిసిల్ల:** సిరిసిల్ల క్రైం, చందుర్తి, రుద్రంగి, వేములవాడ రూరల్, బోయినిపల్లి, వీర్నపల్లి, ఇల్లంతకుంట.

**ఇంటర్వ్యూ తేది: 19-01-2026**

**ప్రజాజ్యోతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం**
సాయికృష్ణ థియేటర్ టు ఉమెన్స్ కాలేజ్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.
సంప్రదించాల్సిన నంబర్: 8333998076



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 14-1-2026 పేజీలు : 15




### రోడ్డు భద్రతా చర్యలు
# పకడ్బందీగా చేపట్టాలి..

3 లో..

- బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. నియంత్రణ చర్యల ప్రణాళిక సిద్ధం చేయాలి
- ప్రతి నెలలో రోడ్ సేఫ్టీ సమావేశం నిర్వహిస్తాం -నో హెల్మెట్.. నో పెట్రోల్ పక్కాగా అమలు చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఎస్పీ, వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం

### ప్రభుత్వ ఆసుపత్రి
# నిర్లక్ష్యం..
### బాలుడి ప్రాణాలతో చెలగాటం

- కొడిమ్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రేబిస్ టీకా వ్యవహారంపై రచ్చ
- స్టాక్ ఉన్న లేదని చెప్పిన సిబ్బంది- రెండో డోస్ కోసం తిరగాల్సి వచ్చిన బాధిత కుటుంబం
- కమ్యూనికేషన్ గ్యాప్ అని చెప్పిన డాక్టర్- నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

మిగతా 13లో...



### అడుగడుగునా వెలిచాలకు
# జననీరాజనం..

- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
- అలుగునూర్ చౌరస్తా నుంచి గీత భవన్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ..
- మహిళల మంగళ హారతులు. బోనాలు డప్పు చప్పుళ్లు
- ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలు





**కరీంనగర్ బ్యూరో, జనవరి 13( ప్రజాజ్యోతి)** మహిళల మంగళ హారతులు బోనాలు డప్పు చప్పుళు ్ళ ఒగ్గుడోలు కళాకారుల నృత్య ప్రదర్శనలు టపాసుల మోతమార్మోగిన కార్యకర్తల నినాదాల మధ్య కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు కనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం లభించింది. వేలాదిమంది కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు మైనార్టీ..

మిగతా 7లో...

# రైతులకు లో వోల్టేజ్ సమస్యకు చెక్

## నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన సెస్ వైస్ చైర్మన్ తిరుపతి

**కోనరావుపేట: జనవరి.13(ప్రజా జ్యోతి):** రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించామని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడమే ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా పంట సాగు సమయంలో తగిన విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఇకపై నాణ్యమైన విద్యుత్ లభిస్తుందని, మోటార్లు సక్రమంగా నడుస్తాయని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామాల్లో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నామని వివరించారు.రైతులు నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం చూపిన అధికారులకు కృతజ్ఞతలు



తెలుపుతూ సెస్ వైస్ చైర్మన్ ఏఈ లైన్ ఇన్స్పెక్టర్ లకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనుష అనిల్ కుమార్ ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్ సెస్ ఏఈ దివ్య లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి వార్డు సభ్యులు బాలరాజు నరేష్ లక్ష్మి పద్మ సెస్ ప్రతినిధి సత్తయ్య లైన్మెన్ శ్రీనివాస్ రైతులు పరశురాములు అర్జున్ రాములు అంజయ్య పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# యూడీఐడీ బ్లాక్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**జీజీహెచ్ లో యూడీఐడీ బ్లాక్ (విభాగం) ఏర్పాట్ల పరిశీలన**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి – 13 (ప్రజాజ్యోతి):** యూడీఐడీ బ్లాక్ (విభాగం) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లో యూడీఐడీ కేంద్రం కోసం బ్లాక్ (విభాగం), ప్రత్యేక టాయిలెట్ నిర్మాణ పనులు, ఫర్నిచర్, ఇతర పనులను మంగళవారం పరిశీలించారు. యూడీఐడీ బ్లాక్ (విభాగం) ప్రవేశ ద్వారం వద్ద నేమ్ బోర్డు రాయించాలని, గోడలపై రంగులు వేయించాలని, ఆవరణ అంతా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. యూడీఐడీ కోసం వచ్చే దివ్యాంగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్వరగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

**వంట గది ఆకస్మిక తనిఖీ:**గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో పేషెంట్లకు భోజనాలు సిద్ధం చేసే గదిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, వాటి నాణ్యతను, మెనూ, ఫ్రిడ్జ్, కూరగాయలు, గుడ్లు, అరటి పండ్లు, బియ్యం, పప్పులు పరిశీలించారు. వంట గదిలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్వహణపై కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేసారు. పరిశీలనలో డీఆర్డీఓ గీత, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ కుమార్, సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు, డిప్యూటీ సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ కాశీనాథ్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీఈ వాణి, డీపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, కేసుల చేధనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

## ప్రజలు వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**హుజురాబాద్ ఏసీపీ మాధవి**



**జమ్మికుంట,జనవరి13 ( ప్రజాజ్యోతి ):** నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని హుజురాబాద్ ఏసిపి మాధవి అన్నారు. మంగళవారం ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల – కుమార్, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ... ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో పోలీసింగ్ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతుందన్నారు. ప్రజల రక్షణకు, నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలని, ప్రతి వీధిలో కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే నేరస్తులను గుర్తించడం, నిందితులను పట్టుకోవడం సులభతరం అవుతుందన్నారు. కెమెరాలు పోలీసులకు మూడవ నేత్రమని నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయని చెప్పారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరస్తులు నేరం చేయడానికి వెనుకడుగు వేసే అవకాశం ఉందన్నారు. ప్రజలు తమ గృహాలు, వ్యాపార సంస్థలకు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందన్నారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటులో గ్రామ ప్రజల నుండి చందాలను వసూలు చేయుటకు



కృషిచేసిన కమిటీ సభ్యులు కొంద విజయ్, కొక్కుల దేవేందర్, ముస్తఫా ఖాన్, జెకె, వంగ రామకృష్ణ లను శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్, సర్పంచ్ రేణికుంట్ల శ్యామల – కుమార్, ఉప సర్పంచ్ నాగపురి వంశీ, కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు రెడ్డి సారంగం, కోడం మహిపాల్,రామంచచింటూ,కరొబారురాం బాబు,సంజీవ్,రాజశేఖర్, సంతోష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ముగ్గుల పోటీల బహుమతులుప్రధానం



**ఎల్లారెడ్డిపేట జనవరి 13( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లిలో ముగ్గుల పోటీలబహుమతి ప్రధానం ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు అనంతరము ప్రథమ , ద్వితీయ ,తృతీయ బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంద రమేష్ ఉపసర్పంచ్ మణెమ్మ, వార్డ్ మెంబర్లు మల్లేశం,అందె దేవరాజ్ ,రామచంద్రం, సెక్రటరీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మినీ మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



**వీణవంక, జనవరి 13 (ప్రజాజ్యోతి):**ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆధ్యాత్మిక వేడుకలలో భాగంగా నిర్వహించనున్న మినీ మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతరలో పాల్గొనాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూవ్ టీవీ టూరి టు ఫౌండర్ & సీఈవో పాడి ఉదయానందన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. 50వ స్వర్ణోత్సవంలోకి అడుగుపెడుతున్న మినీ మేడారం జాతర వీణవంక మండలంలో రెండు సంవత్సరాలకు ఒకసారి ఘనంగా నిర్వహించే ఈ మినీ మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర, 2026 సంవత్సరంలో 50 ఏళ్ల స్వర్ణోత్సవాన్ని పూర్తి చేసుకోనుండటం విశేషంగా నిలుస్తోంది. వైభవంగా జాతర నిర్వహణకు ఏర్పాట్లు స్వర్ణోత్సవాన్ని పురస్కరించుకుని జాతరను మరింత వైభవంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు, భక్తులు ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణపై నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించారు.భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఈ మహాజాతరకు రాష్ట్రవ్యాప్తంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో, వీణవంక ప్రాంతం భక్తిశ్రద్ధలతో పులకించనుంది.

# రాచర్ల తిమ్మాపూర్ లో ఎలక్ట్రిక్ బస్సు ఆపాలని డిపో మేనేజర్ విజ్ఞప్తి

**కరీంనగర్ డిపో మేనేజర్ విచారణ**

**ఎల్లారెడ్డిపేట జనవరి 13 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ లో కరీంనగర్ డిపో ఎలక్ట్రిక్ బస్సులు ఆపకుండా వెళుతున్నాయని తిమ్మాపూర్, బాకూర్పల్లి తండా, గుండారం గ్రామ సర్పంచ్ల చే డిపో మేనేజర్ శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేయగా మంగళవారం సాయంత్రం 6 గంటలకు కరీంనగర్ డిపో మేనేజర్ ప్రజలను కలిసి కలిసి పరిస్థితి తెలుసుకొని తప్పకుండా ఆపుతానని ఇక్కడ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచులు అజ్మీర రాజు ,,ఉప సర్పంచ్ జజ్జన దేవేందర్, భీమయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్ , గోపాల్ ,సతీష్ ,శ్రీనివాస్ ,భాస్కర్ ,గణేష్ ,తిరుపతి ,రమేష్ పరశురాములు, బిలియానాయక్ ,తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ మేయర్ పీఠం బి ఆర్ ఎస్ దే



**కరీంనగర్ బ్యూరో, జనవరి 13( ప్రజాజ్యోతి):**
రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠం బిఆర్ఎస్ పార్టీదేనని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల అన్నారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన నగరానికి సంబంధించిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎప్పుడెప్పుడా ఎన్నికలు వస్తాయా బిఆర్ఎస్ పార్టీ నీ గెలిపించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.తెలంగాణలో మళ్లీ అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అప్పటి వరకూ పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, వారి సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రజల్లో ఈ రెండు పార్టీలపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను తయారు చేస్తుందన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలకు ఇంచార్జిలుగా మాజీ మంత్రి హరీష్ హరీశ్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్‌లు కుమార్ లు ఉంటారని తెలిపారు. ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన సిద్ధంగా ఉన్నామని సరైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఒక్కో డివిజన్‌కు ఒక్కొక్కరు బాధ్యతలు తీసుకుని ముందుకు సాగుతామని వెల్లడించారు. కొంతమంది పార్టీని వదిలి వెళ్లినా తమకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. ఎన్ని సర్వేలు చేసినా విజయం బీఆర్ఎస్ పార్టీదేనని, నూటికి 90 శాతం ఫలితాలు మనకే అనుకూలంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోవు కాలంలో కేసీఆర్ నాయకత్వంలో రానున్న15 ఏళ్లు బీఆర్ఎస్‌పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులకు సూచించారు. ఈ నెల 19న కేటీఆర్ కరీంనగర్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, తో పాటు మాజీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు ఆయా డివిజన్ల అధ్యక్షులు..తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ

**కొనరావుపేట: జనవరి.13(ప్రజా జ్యోతి):**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ మిరియాల్ కార్ బాలాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాలకవర్గం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, “సాంప్రదాయ సంస్కృతి, పండుగల ప్రాముఖ్యతను యువతకు తెలియజేయడమే ఈ పోటీల ఉద్దేశ్యం” అని తెలిపారు. గ్రామంలో సంబర వాతావరణం నెలకొంది.పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు మొదటి బహుమతి 2016, రెండవ బహుమతి 1016, పోటీల్లో పాల్గొన్న మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.



# రోడ్డు భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

**-బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. నియంత్రణ చర్యల ప్రణాళిక సిద్ధం చేయాలి**

**-ప్రతి నెలలో రోడ్ సేఫ్టీ సమావేశం నిర్వహిస్తాం-నో హెల్మెట్.. నో పెట్రోల్ పక్కాగా అమలు చేయాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-ఎస్పీ, వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి - 13 (ప్రజాజ్యోతి):**
రోడ్డు భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీ ఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజు, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ ఛైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన క్షేత్రస్థాయి పరిశీలనపై ఆరా తీశారు.సిద్దిపేట నేషనల్ హైవే, వేములవాడ- కోరుట్ల మార్గం, కరీంనగర్- కామారెడ్డి మార్గం, సిరిసిల్ల -- కరీంనగర్ మార్గంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, రోడ్ల మరమ్మతు, కనెక్టింగ్ రోడ్ల కోసం పక్కా ప్రణాళిక తయారు చేసి, వచ్చే సమావేశంలో దానికి సంబంధించిన, అభివృద్ధి పనుల వివరాలను తెలుపాలని ఆదేశించారు. అలాగే పై రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని సూచించారు. **ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలి:**జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ లలో కచ్చితంగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రతి బంకు యజమాని సామాజిక బాధ్యతగా దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు, క్షతగాత్రులు అవుతుంది ద్విచక్ర వాహనదారులేనని స్పష్టం చేశారు. తమ, కుటుంబ సంరక్షణ కోసం హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను, ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు, బస్సులను తనిఖీ చేయాలని, ఓవర్ లోడ్ తో వెళ్ళే సరుకు వాహనాలపై దృష్టి సారించాలని రవాణా శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సదుపాయం, క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించి ప్రాణాలు కాపాడే వారికి రహవీర్ అర్థిక సహాయంపై సమీక్ష చేశారు. **అరైవ్.. అలైవ్ అమలు:**జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్.. అలైవ్ జిల్లాలో 10 రోజులపాటు అమలు చేస్తామని ఎస్పీ మహేష్ బీ గీతే తెలిపారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కల్పించేందుకు వ్యాస రచన, క్విజ్, ఇతర పోటీలు విద్యార్థులకు, యువతకు నిర్వహిస్తామని వివరించారు. సిరిసిల్ల, వేములవాడలో ప్రధాన రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. బ్లాక్ స్పాట్స్, ఇతర రద్దీ స్థలాల్లో బారికేడింగ్ చేయిస్తామని తెలిపారు.సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే డీఈ అన్నయ్య, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ వినోద్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, సిరిసిల్ల ఆర్టీసీ డీఎం ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వీబీ-జీ రామ్ జీ’ పథకం అద్భుతం

**-ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్ కు ఎందుకింత అక్కసు**

**-నూతన ఉపాధి పథకం కావాలా? వద్దా-కాంగ్రెస్ నేతలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 13( ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “వీబీ-జీ రామ్ జీ” పథకం అద్భుతమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ లోని త్రిధా హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ బాస సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్ లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు.గ్రామానికి స్థిర ఆస్తులను సృష్టించడంతోపాటు ప్రతి ఒక్కరికి కచ్చితంగా 125 రోజుల పని దొరుకుతుందన్నారు. వ్యవసాయ సీజన్ లో కూలీలు దొరకక ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ పథకం ద్వారా ఉపశమనం కల్పించబోతోందన్నారు. గతంతో పోలిస్తే ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.17 వేల కోట్లు కేటాయించబోతోందన్నారు. తెలంగాణకు సైతం రూ.340 కోట్లు అదనంగా రాబోతున్నాయని తెలిపారు. ఇంత గొప్ప పథకాన్ని అడ్డుకోవాలని చూడటం కాంగ్రెస్ నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరును తీసేయడంపై కాంగ్రెస్ అనవసరం రాద్ధాంతం చేస్తోందన్నారు. తొలుత ఈ పథకానికి మహాత్ముడి పేరే కాంగ్రెస్ పెట్టలేదని చెప్పారు. పాలకులు మారినప్పుడు పథకాల పేర్లు మారడం సహజమేనని, గతంలో వాల్మీకీ, అంబేద్కర్ పేర్లతో వాజ్ పేయి ప్రభుత్వం వాంబే స్కీం పేరుతో ఇండ్ల నిర్మాణ పథకాన్ని ప్రవేశపెడితేకాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వారి పేర్లను తొలగించి ఇందిరాగాంధీ ఆవాస్ యోజన పథకంగా మార్చారని గుర్తు చేశారు. హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు ఎన్టీఆర్ పేరుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా నామకరణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ విషయంలో కేసీఆర్ ఇష్టానుసారంగా వ్యవహరించారని తెలిపారు. కుటుంబ ఆస్తులను పంచినట్లుగా కొడుకు, కూతురు, అల్లుడి కోసం జిల్లాలను ఏర్పాటు చేశారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ స్టాండ్ క్లీయర్ గా ఉందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను తొలగించి బీసీలకు రిజర్వేషన్లను అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు.

# అంతర్గాం టి.టి.ఎస్ గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ముఖ్య అతిథులుగా తహశీల్దార్ తూము రవీందర్, ఎంపీఓ తిరుపతి**

**రామగుండం, జనవరి 13 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి.టి.ఎస్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయానికి అనుగుణంగా మహిళలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంగోత్ రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా గ్రామంలో ఐక్యతను పెంపొందించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రకాల రంగుల ముగ్గులతో గ్రామాన్ని సుందరంగా మలిచారని అన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్, మండల ప్రజా పరిషత్ అధికారి తిరుపతి, ఎంపీఓ బైరి వేణుమాధవ్, ఏపీఎం సదానందం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.టి.ఎస్ గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్, ఉపసర్పంచ్ ఉషా, వార్డు సభ్యులు, అంతర్గాం



తహశీల్దార్ తూము రవీందర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్ అధికారి తిరుపతి, ఎంపీఓ బైరి వేణుమాధవ్, ఏపీఎం సదానందం, సీసీ సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, మహేష్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సుల్తానాబాద్, జనవరి 13:( ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 6, 7, 8, 9 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు శనివారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూౌపట్టణంలో సొంత ఇళ్లు లేని పేదలు అనేక మంది ఉన్నారని, అలాంటి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇళ్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇంటి ఓనర్లుగా చేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట పేదలను మోసం చేసిందని విమర్శించారు. పేదలకు ఒక్క ఇల్లు కూడా అందించలేని బీఆర్ఎస్ పాలనకు భిన్నంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణాన్ని కోట్లాది రూపాయల నిధులతో అత్యంత అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నామని, పట్టణం శరవేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చెప్పారు. రానున్న రోజుల్లో శంభుని చెరువు కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్‌ను పూర్తిగా సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు మిగిలిన అన్ని అభివృద్ధి పనులు కూడా



త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్ల వరప్రసాద్, పడాల అజయ్ గౌడ్ గాజుల రాజమల్లు, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్. దాసరి సతీష్, బిరుదు కృష్ణ, దుగ్యాల సంతోషరావు చింతల రాజు, కుమార్ దేవేందర్, విజయ్, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, ముత్యాల రవీందర్, కందునూరి ప్రకాష్ రావు, ఉస్తేం గణేష్, పడాల అజయ్ గౌడ్, పురం హరికిషన్, దున్నపోతుల రాజయ్య, మమ్మద్ రఫీక్, పైముద్దీన్, ఫరూక్, మోబిన్, , వేగోళం శంకర్ గౌడ్, సిద్ధ తిరుపతి, కందునూరి పోశం, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మేనేజర్ అలీముద్దీన్, హౌసింగ్ డీఈ, ఏఈ నవ్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు

**నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి డిటిఓ లక్ష్మణ్**

**తంగళ్ళపల్లి జనవరి 13 (ప్రజాజ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు,ప్రజలకు అవగాహన కల్పించారు. జాతీయ రహదారి భద్రత మసోత్సవాలలో భాగంగా రోడ్డు నియమ,నిబంధనల పై ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని డిటిఓ తెలిపారు. నో హెల్మెట్,నో పెట్రోల్ అమలు జిల్లాలో జిల్లా కలెక్టర్ అమలు చేస్తున్నారు. దీనిని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఓ లక్ష్మణ్,ఆర్టిఏ మెంబర్ సంగీతం




శ్రీనాథ్,ఏ ఎం వి ఐ రజినీ దేవి,సిరిసిల్ల అసెంబ్లీయూత్‌కాంగ్రెస్ ఇన్చార్జ్ చుక్క రాజశేఖర్,సిబ్బంది,ట్రాక్టర్ ఓనర్లు,డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు యువకులు తదితరులు ఉన్నారు.

# కిష్టంపేటలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ఎన్నికల హామీలకు కార్యరూపం - వొడితల ప్రణవ్**

**వీణవంక, జనవరి, 13, ( ప్రజాజ్యోతి ):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.



మంగళవారం వీణవంక మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రణవ్‌కు ఘన స్వాగతం పలికింది. అనంతరం మాట్లాడుతూ, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటను నెల తిరగకముందే నిలబెట్టుకున్న పాలకవర్గాన్ని ఆయన అభినందించారు. ఇదే వేగాన్ని రానున్న రోజుల్లో కూడా కొనసాగిస్తూ గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. పని చేసే వారిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ కర్తవ్యమని పేర్కొన్న ప్రణవ్, నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడు – బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకోలేకపోయాయి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని ప్రణవ్ తెలిపారు. ఇద్దరు ఎంపీలు, ఒక కేంద్రమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఏకమై ప్రయత్నించినా కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోలేకపోయారని వ్యాఖ్యానించారు. ఇదే స్పీడ్‌తో రానున్న జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని, అందుకు కార్యకర్తలందరూ సమష్టిగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జూలపల్లి మండల కేంద్రానికి 108 అంబులెన్స్ మంజూరు చేయాలి

**డీఎంహెచ్ఓకు సర్పంచ్ పాటకుల అనూష వినతి**



**జూలపల్లి, జనవరి 13: (ప్రజా జ్యోతి):** జూలపల్లి మండల కేంద్రానికి 108 అత్యవసర అంబులెన్స్‌ను మంజూరు చేయాలని జూలపల్లి గ్రామ సర్పంచ్ పాటకుల అనూష జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్ఓ) కోరారు. ఈ మేరకు ఆమె జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. జూలపల్లి మండలంలో మొత్తం 13 గ్రామాలు ఉండగా, అత్యవసర వైద్య సేవల కోసం ప్రజలు పెద్దపల్లి, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రులకు సుమారు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని ఆమె తెలిపారు. మండల కేంద్రంలో 108 అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారు, హఠాత్తుగా అనారోగ్యానికి గురైన రోగులు సకాలంలో వైద్య సేవలు పొందలేక ప్రాణాపాయ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు ఆలస్యం కావడం వల్ల అనేక సందర్భాల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. మండలంలోని 13 గ్రామాల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జూలపల్లి మండల కేంద్రానికి తక్షణమే 108 అంబులెన్స్‌ను మంజూరు చేయాలని డీఎంహెచ్ఓను కోరినట్లు సర్పంచ్ పాటకుల అనూష తెలిపారు.

## పాపయ్యపల్లె గ్రామంలో ముగ్గుల పోటీలు

### సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో







**తంగళ్ళపల్లి జనవరి 13(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లె గ్రామంలో సర్పంచ్ చెన్నవేని పరుశురాములు,ఉప సర్పంచ్ గోగు అనిల్ మరియు పాలకవర్గము ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందించారు. మొదటి విజేత గంభీరావుపేట శిరీష రాజుకి మిక్సర్ గ్రైండర్ బహుమతిని అందించారు. రెండవ బహుమతి బొజ్జ తేజ,తండ్రి లింగయ్యకి నాన్ స్టిక్ పాన్ సెట్టు బహుమతి అందించారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు అందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇరిగేషన్ ఏఈ సాగర్ పాల్గొని విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నవేని పరుశురాములు,ఉప సర్పంచ్ గోగు అనిల్,పంచాయతీ కార్యదర్శి కరికే కవిత,వార్డు మెంబర్లు బొజ్జ దేవరాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎరెడ్డి వెంకట్ రెడ్డి,చెన్నవేని తిరుపతి,బొజ్జ వివేక్, సొల్ల కొమరేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి, జనవరి 13 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం "ప్రజా జ్యోతి" దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కరీంనగర్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సకాలంలో చేరవేయడంలో "ప్రజా జ్యోతి" దినపత్రిక విశేష సేవలందిస్తోందని అభినందించారు. సమాచారంతోపాటు ప్రజా ప్రయోజనకర అంశాలను సమాజానికి అందించడంలో "ప్రజాజ్యోతి" క్యాలెండర్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ప్రజాజ్యోతి రిపోర్టర్ ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ ఎస్ యు ఐ నాయకుడి పై వేటు

### హస్తం పార్టీ నుంచి బహిష్కరణ

**గోదావరిఖని , జనవరి 13(ప్రజా జ్యోతి):** ఎన్ ఎస్ యు ఐ నాయకులు దాసరి విజయ్ పై వేటు పడింది.కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో ఇటీవలే జరిగిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల ప్రొసీడింగ్స్ పంపిణీ సభలో విజయ్ దురుసుగా ప్రవర్తించడం పై ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఇక నుంచి విజయ్ కి పార్టీ తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఈ నెల 13నుంచి అమలవుతుందని,పార్టీ,దాని అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు గమనించాలని కోరారు.

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

### స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రానికి నిత్యావసరాల పంపిణీ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి 13:** నేషనల్ యూత్ డే, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్థానిక పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు కలిసి పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రానికి 25 కిలోల బియ్యం, నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా. అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డా. మణి గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజం పట్ల బాధ్యత వహిస్తూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందుతాయని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా. అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డా. మణి గణేష్, హెచ్ఓడి స్వాతి, ఏవో సురేష్, రాజు రెడ్డి, చొప్పర వంశీ, స్వాతి, సోఫియా, శ్రీనివాస్, సంగీత, దినేష్, సుచరిత, మానస, అనూష, శైలజ, కావ్య, లావణ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేందర్, లవన్‌తో పాటు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## 24వ డివిజన్‌లో తప్పిదాలను సమీక్షించాలి

### రిజర్వేషన్ కేటాయింపులో అక్రమాలపై కలెక్టర్‌కు వినతి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 13 (ప్రజాజ్యోతి):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో ఓటరు జాబితా మరియు రిజర్వేషన్ కేటాయింపుల్లో తీవ్ర తప్పిదాలు జరిగాయని ఆరోపిస్తూ ఆయా వార్డు ప్రజలు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.వార్డు పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించకపోవడం వల్ల వాస్తవ ఓటర్ల వివరాలు జాబితాలో ప్రతిబింబించలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్టీపీసీ ప్రాంతంలో నివసిస్తున్న వందలాది మంది కొత్త ఓటర్లను జాబితాలో చేర్చలేదని, అలాగే బదిలీ అయిన అనేక మంది ఉద్యోగుల కుటుంబాలను ఓటరు జాబితా నుంచి తొలగించలేదని తెలిపారు. ఈ కారణంగా ఓటరు జాబితా వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించడం లేదని వాపోయారు.తప్పుల తడకగా ఉన్న ఓటరు జాబితా ఆధారంగానే 24వ డివిజన్‌లో రిజర్వేషన్ కేటాయింపులు చేపడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం రొటేషన్ పద్ధతిని అనుసరించి రిజర్వేషన్ సరిచేయాలని, ఈ ప్రక్రియను తక్షణమే సమీక్షించాలని కోరారు.2014లో ఒకే డివిజన్‌ను 47, 48 డివిజన్‌లుగా విభజించి, రెండింటినీ జనరల్ కేటగిరీకి కేటాయించారని తెలిపారు. అనంతరం 2020లో ఈ రెండు డివిజన్‌లను కలిపి 24వ డివిజన్‌గా మార్చి మళ్లీ జనరల్ కేటగిరీకి కేటాయించారని పేర్కొన్నారు. ఒకే డివిజన్‌ను పలు మార్లు 'రిజర్వేషన్ లేని మహిళలకు' కేటాయించడం చట్టవిరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు.ఈ అంశంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని కోరుతూ పి. హరికృష్ణ యాదవ్, నేత్ర, మధు, జీవన్, రవి, తరుణ్, అభిలాష్, రితేష్ రెడ్డి తదితరులు కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పించారు.

## పూదరి మహేందర్‌కు కాంగ్రెస్ టికెట్ ఖరారు

### ప్రకటించిన ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 13 (ప్రజాజ్యోతి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పెద్దపల్లి పట్టణం 11వ వార్డు నుంచి పూదరి మహేందర్‌ను కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా ఖరారు చేసినట్లు ఎమ్మెల్యే విజయరమణరావు ప్రకటించారు. మహిళలకు రిజర్వేషన్ వర్తిస్తే పూదరి మహేందర్ భార్యను అభ్యర్థిగా నిలబెడతామని పేర్కొంటూ పూదరి మహేందర్ కుటుంబానికే టికెట్ ఖరారైందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుందరంగా మారుతుందని ఆయన చెప్పారు. అంతకుముందు మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10, 11వ వార్డుల్లో అర్హులైన 36 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే విజయరమణరావు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నూగిళ్ల మల్లయ్య, బండారి రాంమూర్తి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రంగంపల్లి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలుగా జీతాలు లేవు ఎన్‌హెచ్‌ఎం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన

## జనవరి 22న కోఠీలో ధర్నా హెచ్చరిక

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి 13: జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ, పిల్లల చదువు, ఇళ్ల అద్దెలు, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ తమకు కనీస ఆర్థిక భద్రత లేకుండా పోయిందని ఉద్యోగులు పేర్కొన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పష్టమైన పరిష్కారం లభించలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, జీతాలు చెల్లించని పక్షంలో ఈ నెల 22న హైదరాబాద్ కోఠీలోని ఎన్‌హెచ్‌ఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు అధికారికంగా నోటీసులు అందజేశారు. మంగళవారం జిల్లా వైద్య



ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రమోద్ కుమార్‌కు సమ్మె నోటీసు సమర్పించినట్లు వారు తెలిపారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆరోగ్య శాఖకు వెన్నెముకలాంటివారని, అయినా తమను నిర్లక్ష్యం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాలుగు నెలల బకాయి జీతాలను విడుదల చేసి న్యాయం చేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి, ప్రదీప్, మహేందర్, నరేష్, అనిల్, ప్రభాకర్, వైభవ్, అఖిల, సునీత, సుష్మ, సరళ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ ను మార్చిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

## మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, జనవరి 13 (ప్రజాజ్యోతి): రాత్రికి రాత్రే ఓటర్ లిస్ట్ ను మార్చిన వ్యక్తులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు సరియైన ఓటర్ లిస్టును ప్రకటించాలని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ ఓటర్ లిస్టు నిన్నటి రోజున రాత్రికి రాత్రే మార్చారని,కేవలం ఇది బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు వారికి దక్కకుండా చేసిన కుట్రలో భాగంగానే జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ బిజెపికి వణుకు పుడుతుందన్నారు. తప్పుల తడకగా ఉన్న ఓటరు జాబితా పై రెండు పార్టీలు స్పందించకపోవడం పట్ల వారి ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఇంటి ఓటర్ లిస్ట్‌ను తాము నివసిస్తున్న డివిజన్ కాకుండా వేరే డివిజన్ కు మార్చడం పట్ల ఎవరి హస్తముందో తేల్చాలని డిమాండ్ చేశారు. ఒక ఎమ్మెల్యేకే ఇలా జరిగితే మిగతా సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని అధికారులను నిలదీశారు. ఓటర్ లిస్ట్ రూపొందించిన సమయంలో కంప్యూటర్ ఆపరేటర్ వద్ద ఎవరు ఉన్నారు. జిల్లా



కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు లేకుండానే ఈ మార్పులు ఎలా జరిగాయి అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్‌కు తెలియకుండా ఇంత పెద్ద ఎత్తున అవకతవకలు ఎలా జరిగాయన్న విషయాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలు ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకునే ఉద్దేశంతోనే కావాలనే ఓటర్ లిస్ట్‌ను తప్పుల తడకగా తయారు చేశారని గంగుల ఆరోపించారు. ఈ వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరల సరియగు ఓటర్ లిస్ట్ ప్రకటించాలని లేనిచో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 13: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని, ప్రజా ప్రభుత్వ హయంలో సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హుడికి అందుతున్నాయని తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10, 11వ వార్డుల్లో అర్హులైన 36 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించిన అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కనీసం 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. గత పాలకులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి పేదలను మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం





అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, పెద్దపల్లి నియోజకవర్గంలో అవి నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో పట్టణం సుందరంగా మారుతోందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రంగంపల్లి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ముందుండేది జన సేవాదళ్

## సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



కరీంనగర్ టౌన్, జనవరి 13 (ప్రజాజ్యోతి): జనసేవ దళ్ కార్యకర్తలు అంటే ఆర్మీ లాంటి ఉక్కు శిక్షణ గలిగిన వారు అని,ప్రజలకు ఆపదలో ముందుండేది జన సేవాదళ్ అని, సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న మత్తు మహమ్మారిని తరిమికొట్టే బాధ్యత యువ కమ్యూనిస్టులైన జనసేవ దళ్ సభ్యులు తీసుకోవాలనిజనవరి18న ఖమ్మంలో జరిగే సిపిఐ భారీ బహిరంగ సభకు జిల్లా నుండి వేలాదిగా తరలి వెళ్లామనిసిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రం లో మంగళవారం జరిగిన జన సేవాదళ్ కరీంనగర్ జిల్లా స్థాయి శిక్షణ శిబిరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు నాటి సిపిఐ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు గారు 1964 లో ప్రారంభించిన జన సేవాదల్ నేటికీ కొనసాగుతున్నది దేశంలోని మతోన్మాదం నుండి ప్రజలకు ఇబ్బందులు జరిగినప్పుడు జన సేవాదళ్ కార్యకర్తలు వారి నుండి కాపాడేక్రమ శిక్షణ కలిగిన సైన్యం అని ఆయన కొని ఆడారు. దేశంలో వరదలు ,విపత్తులు వచ్చినప్పుడు ప్రజలను కాపాడే ఎర్రసైన్యమే జన సేవాదళ్ కార్యకర్తలు అని , సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా జనవరి 18 తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో జనసేవ దళ్ కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ శిక్షణ శిబిరానికి ట్రైనింగ్ ఇవ్వడానికి వచ్చిన జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్ట్రక్టర్ గోషిక మోహన్ కార్యకర్తలకు పలు రూపాల్లో ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే స్వామి, పొన్నగంటి కేదారి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, నాగేల్లి లక్ష్మారెడ్డి ,గూడెం లక్ష్మి ,న్యాలపట్ల రాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతల శ్రీనివాస్ రెడ్డి, బ్రాహ్మణపల్లి యుగంధర్, మచ్చ రమేష్, అందే చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బండారి కుటుంబానికి పరామర్శ

గోదావరిఖని,,(ప్రజా జ్యోతి) జనవరి 13: గోదావరిఖని గాంధీనగర్‌కు చెందిన బండారి సాంబమూర్తి మాతృమూర్తి రాజవ్వ దశదినకర్మ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా ఫౌండేషన్ చైర్మన్, సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్వల్ దుర్గం నగేష్ హాజరై నివాళులర్పించారు. రాజవ్వ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, నాయకుడు జాడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి ప్రసవాలు పెంచాలి

**-ప్రతి గర్భిణీని తప్పనిసరిగా ట్రాక్ చేయాలి**

**-జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,, జనవరి 13 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఆశా నోడల్ సూపర్వైజర్ల నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి ఫుల్ టర్మ్ గర్భిణీని తప్పనిసరిగా ట్రాక్ చేసి, వారితో కలిసి ప్రసవ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులైన జీజీహెచ్ రామగుండం, జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు సుల్తానాబాద్, మంథనిలలోనే ప్రసవం జరిగేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు, గైనకాలజీ నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రసవాల కోసం 102 వాహన సేవలను వినియోగించుకోవాలని, ఆశాలు గర్భిణీల వెంట ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. వైద్య సిబ్బంది గర్భిణీలతో, రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై నమ్మకం కలిగించాలని తెలిపారు.క్షయవ్యాధి లక్షణాలైన జ్వరం, బరువు తగ్గడం, మందులకు లొంగని దగ్గు ఉన్నవారికి తప్పనిసరిగా తుమ్ము పరీక్షలు, అవసరమైన ఎక్స్‌రే స్క్రీనింగ్ చేయించాలని ఆదేశించారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్‌లో గుర్తించిన అనుమానిత కేసులకు డీపీఎంఓ లేదా వైద్యాధికారి ద్వారా స్క్రీనింగ్ చేయించి, లెప్రసీగా నిర్ధారణైన వారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని తెలిపారు.అలాగే 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ నిర్వహించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అధిక రక్తపోటు, మధుమేహం నిర్ధారణ అయిన వారికి వైద్యులు సూచించిన మందులు తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డా. బి. శ్రీరాములు, డా. వి. వాణిశ్రీ, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, వైద్యాధికారి డా. లక్ష్మీ భవాని, ఆశా నోడల్ ఆఫీసర్ సిహెచ్ఓ దయామని, ఆశా నోడల్ సూపర్వైజర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి ఆదేశాలతో విద్యుత్ సమస్యలు పరిష్కారం

**సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు**

**ధర్మారం,జనవరి13(ప్రజాజ్యోతి న్యూస్):**రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతోచామనపల్లి గ్రామంలో విద్యుత్తు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు తెలిపారు.ఇటీవల ప్రజ బాటలో కార్యక్రమంలో భాగంగా గుర్తించిన మూడు సమస్యలలో ఒక్క సమస్యను విద్యుత్ అధికారులు పరిష్కరించారు.జొన్నకుంట్ల పాండ్వాలా గుట్ట దగ్గర ఉన్న పొలాల రైతులకు విద్యుత్తుతో తీవ్ర అంతరాయం ఏర్పడేది.మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో చామనపల్లిలో విద్యుత్ శాఖ పెద్దపెల్లి డి.ఇ రాజ బ్రహ్మచారి,ఏ.డి పర్యవేక్షణలో ఖిలవనపర్తి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించారు.వెంటనే స్పందించిన మంత్రికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# అడుగడుగునా వెలిచాలకు జననీరాజనం

**ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు-అలుగునూర్ చౌరస్తా నుంచి గీత భవన్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ**

**మహిళల మంగళ హారతులు. బోనాలు డప్పు చప్పుళ్ళు-ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలు**





**కరీంనగర్ బ్యూరో, జనవరి 13( ప్రజాజ్యోతి):** మహిళల మంగళ హారతులు బోనాలు డప్పు చప్పుళ్ళు ఒగ్గుడోలు కళాకారుల నృత్య ప్రదర్శనలు టపాసుల మోతమార్మోగిన కార్యకర్తల నినాదాల మధ్య కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు కనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం లభించింది. వేలాదిమంది కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులుఎస్సీ ఎస్టీ బీసీ వివిధ కుల సంఘాల నాయకులు.. కార్యకర్తలు యువత మహిళలు వేలాదిగా తరలివచ్చి తమ అభిమాన నేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. అడుగు అడుగునా జనం నీరాజనం పట్టారు. మొట్టమొదట అల్గునూరు చౌరస్తాలో వెలిచాల రాజేందర్రావుకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత రాజేందర్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు అభిమానులు రాజేందర్ రావు కు జెసిబి ద్వారా గజమాలవేసి సత్కరించారు. ఆ తర్వాత కోతి రాంపూర్ లో స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇక్కడ మహాత్మా గాంధీ విగ్రహానికి రాజేందర్రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కమాన్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికి ఘనంగా శాలువాలతో సత్కరించారు. గజమాల వేసి సన్మానించారు. కమాన్ చౌరస్తాలో బ్రహ్మంగారి ఆలయంలో రాజేందర్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖడ్గాన్ని బహుకరించారు. అనంతరం సిక్కువాడి చౌరస్తాలో రాజేంద్ర రావుకు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఖడ్గాన్ని బహుకరించారు. అనంతరం బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. పెద్ద గజమాలతో సత్కరించారు. అనంతరం ర్యాలీగా గీతా భవన్ చౌరస్తా వద్దకు చేరుకున్న రాజేందర్రావుకు కాంగ్రెస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు స్వాగతం పలికి సత్కరించారు. సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి రాజేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు పెద్ద గజమాల వేసి సన్మానించారు..కరీంనగర్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో వెలిచాల రాజేందర్ రావు (రాజన్న)లిలికు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలకడం విశేషం.అలుగునూర్ చౌరస్తా నుంచి గీత భవన్ చౌరస్తా వరకు రాజన్న సాగిన భారీ ర్యాలీ జన సంద్రాన్ని తలపించింది. వేలాదిమంది అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటారు. రహదారులు నిండా ప్రజలే నిండిపోయారు. ర్యాలీ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. మహిళలు సంప్రదాయబద్ధంగా మంగళ హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. మహిళలు బోనాలు, డప్పు చప్పుళ్లు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా సాగిన ఈ స్వాగత కార్యక్రమం ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేసింది.**బీఆర్ఎస్, బిజెపిలను చిత్తుగా ఓడిస్తాం..కరీంనగర్ నగర పాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం..కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు.**కరీంనగర్ కాంగ్రెస్ నాయకులమంతా సమిష్టిగా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావు స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతామని శపథం చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్పష్టం చేశానని తెలిపారు.అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులై మొట్టమొదటిసారిగా మంగళవారం కరీంనగర్ వచ్చిన వెలిచాల రాజేందర్ రావు డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ డిసిసి అధ్యక్షుడు వైద్యులు అంజన్ కుమార్ ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్ కోడూరు సత్యనారాయణ గౌడ్ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతా సమిష్టిగా రాబోయే మున్సిపల్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. మా మధ్య ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా తాను కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు అందించిన ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల్లో అన్ని రకాలుగా ఆర్థికంగా సామాజికంగా ప్రజల్లో పలుకుబడి ఉన్న నేతలకు టికెట్లు దక్కుతాయని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నాయకుల మంతా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు. తను నగర అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించానని పేర్కొన్నారు. మేనిఫెస్టోను ఒక భగవద్గీత లాగా భావిస్తూ కరీంనగర్ నగరాన్ని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతామని రాజేందర్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది రాష్ట్రంలోనే పర్యటక ప్రాంతంగా తయారు చేస్తామని తెలిపారు. కరీంనగర్ రూపురేఖలను సమూలంగా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళికతో మేనిఫెస్టోతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. కరీంనగర్లో బీఆర్ఎస్ బిజెపి ఆటలు ఇక సాగనివ్వమని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బిజెపి నేతలు చీకటి ఒప్పందాలు చేసుకుంటూ ఒకరి గెలుపు కోసం మరొకరు సహాయపడుతున్నారని ఆరోపించారు. వారి ఆగడాలను ప్రజలు గమనించారని వాటికి స్వస్తి పలికే రోజు అసన్నమైందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని రాజేందర్రావు పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ డిసిసి అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు అభినందనలు తెలిపారు. రాజేందర్ రావ్ తో కలిసి కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కలిసికట్టుగా కాంగ్రెస్ విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పటిష్టతకు అందరం కలిసిమెలిసి పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ బీసీ మైనార్టీ సెల్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగకు ఇంటికి చేరిన మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి దంపతులు

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 13 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కిష్టంపేట. గ్రామానికి చెందిన. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు. కంకణాల రాజిరెడ్డి. అలియాస్ వెంకటేష్.ఆయన భార్య ఈశ్వరి తో .ఇటీవల తెలంగాణ రాష్ట్ర డిజిపి. శశిధర్ రెడ్డి ముందు. ఇటీవలఅనారోగ్యంతో. లొంగిపోయా రూ. సంక్రాంతి పండుగకు తన స్వగ్రామమైన. కిష్టంపేటలో. గల సొంతింటికి దంపతులతో చేరుకున్నారు. ఆయన రావడంతో. కుటుంబీకులు ఆనందం వెలబుచ్చుతున్నారు. తన తండ్రి బాల్ రెడ్డి. తో పాటు. ఇద్దరు అన్నయ్యలు. మృతిచెందినప్పటికీ కడసారి చూపుకు ఆయన రాలేకపోయాడు. తల్లి ఈ రవ్వ ఇక రాడు అనుకునేది. ఆయన కొరకు ఎప్పుడు వస్తాడోనని ఎదురుచూసేది. అనారోగ్యంతో లొంగిపోయి ఇంటికి రావడంతో



కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు . ఆయన వచ్చాడని తెలిసి గ్రామస్తులు స్నేహితులు ఆయనను చూడడానికి తరలి వస్తున్నారు. వచ్చిన వారిని ఆప్యాయతతో పలకరిస్తున్నాడు.తన పాత జ్ఞాపకాలను. కుటుంబీకులతో నెమరు వేసుకున్నారు.

## గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ - ఘన ప్రారంభం

**చిగురుమామిడి:13, (ప్రజా జ్యోతి ):** ముల్కనూర్ గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ -- కొమురయ్య గారు ఘనంగా ప్రారంభించారు.సర్పంచ్ గారు టాస్ వేయగా, టాస్ గెలిచి వంగపల్లి చంద్రశేఖర్ టీమ్ బ్యాటింగ్, మహమ్మద్ వసీమ్ టీమ్ బౌలింగ్ మేదం జరిగింది.లి వంగపల్లి చంద్రశేఖర్ టీమ్వంగపల్లి చంద్రశేఖర్, కయ్యం తిరుపతి, కన్నోజు కృష్ణస్వామి, నిలిగొండ సంపత్, కయ్యం అంజి, వంగపల్లి రమేష్, పైడిపల్లి విక్రం, తిప్పారపు రమేష్, పైడిపల్లి కైలాష్, బరిగల సంపత్, పైడిపల్లి అనిల్ **మహమ్మద్ వసీమ్ టీమ్**మహమ్మద్ వసీమ్, మరి కార్తీక్, బరిగల హరిప్రసాద్, పైడిపల్లి గణేష్, నాగరాజు, నారాయణపురం నరేష్, మహమ్మద్ సోహెల్, అనగొని నవీన్, సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య యువతను ఉద్దేశించి మాట్లాడుతూ:"క్రీడలు శరీర దారుఢ్యాన్ని పెంచడమే కాదు, క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను కూడా



పెంపొందిస్తాయి. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల ద్వారా ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ ఐక్యతకు పునాది" అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనరావుపేట మండల కేంద్రంలో కార్యక్రమం

**కొనరావుపేట: జనవరి.13(ప్రజా జ్యోతి) :** రోడ్డు భద్రత అవగాహనపై పోలీసు డిపార్ట్మెంట్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు కొనరావుపేట మండల కేంద్రంలో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీట్ బెల్టు





వినియోగించలని మద్యం సేవించి వాహనం నలుపుకూడదని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వేగ పరిమితులు పాటించాలని అవగాహన కల్పించారు, రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు,

## సాయినాథ్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### 25 సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవలను అందిస్తున్న యూత్ సభ్యులు

**జమ్మికుంట,జనవరి13( ప్రజాజ్యోతి ) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి లోని సాయినాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ సందర్భంగా సంస్కృతి సాంప్రదాయాలను సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా ఆడపడుచులు అందమైన రంగులతో వేశారని అభినందించారు. అనంతరం సాయినాథ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కందారపు రాజేష్ మాట్లాడుతూ.. కొత్తపల్లి లో 25 సంవత్సరాల నుండి అనేకమైన స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటున్నామని అన్నారు.ప్రజలు వీరికి



వెన్నంటే ఉంటున్నామని అన్నారు. భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అన్నారు.. ముగ్గుల పోటీలో మొదటి విజేత వజ్జపల్లి సుమలత,ద్వితీయ బహుమతి కిరణ్మయి, తృతీయ బహుమతి లక్ష్మీ ప్రసన్న లు విజేతలుగా ఎంపిక కాగా వారికి పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, దేశిని కోటి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎలగందుల సరూప శ్రీహరి పిట్టల శ్వేత రమేష్, మాజీ వార్డు సభ్యులు బలబత్తుల శ్రీకాంత్, ఉడుత వెంకటేష్ యూత్ సభ్యులు బోరల గోపి, ఆకుల సురేష్, తుమ్మ రాజేష్, సురోజ్ శ్రీనాథ్, వేముల వెంకటేష్, గుత్తికొండ శ్రీధర్, గుండా జగదీష్, నూకాల సునీల్, పృథ్వి, అజయ్, భరత్, అనిల్, రంజిత్, ఓజ్జపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు..

## అయ్యప్ప గుడిలో మకర సంక్రాతి వేడుకలు



**వేములవాడ, జనవరి, 13: ప్రజాజ్యోతి:** వేములవాడ పట్టణం లోని అయ్యప్పా దేవాలయంలో బుధవారంరోజున, అయ్యప్ప దేవాలయం వ్యవస్థపాక అధ్యక్షుడు కొండా. దేవయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవం గా, కార్యక్రమంలు జరుగును.మకరసంక్రాతిపండుగసందర్భంగా,అయ్యప్ప ఆలయములో బుధ వారం రోజున అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయము 6 గంటలకుఅయ్యప్ప స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేక ములువేదబ్రాహ్మణోత్వములతోప్రధానార్చకులు దేవరాజ్ యశ్వంత్ గురుస్వామిఆధ్వర్యంలోఅభిషేకములు జరుగును.ఉదయము ఎనిమిది గంటల నుండి అయ్యప్ప స్వామి దేవాలయము రంగురంగుల ముగ్గుల కార్యక్రమము వేముల వాడ పట్టణ మహిళ సోదరీ మణులు మరియు పిల్లలు అందరూ ముగ్గులు వేయడం జరుగును.సాయంత్రము మూడు గంటలకు అయ్యప్పస్వామి ఆభరణములు అయ్యప్ప స్వామి దేవాలయము వ్యవస్థాపక అధ్యక్షుడు,కొండ దేవయ్య ఇంటి నుండి ఊరేగిం పుగా భీమేశ్వరాలయము వెళ్లి స్వామిని దర్శనం చేసుకుని అక్కడ నుండి అయ్యప్ప స్వామి దేవాలయం చేరుకొని స్వామి వారికి ఆభరణములు అలంక రించడం జరుగును.శబరిమలై లో మకర జ్యోతి దర్శనం వచ్చిన తర్వాత ఇక్కడ కూడా అయ్యప్ప స్వామి దేవాలయంలో టీవీలలో అయ్యప్ప స్వామి జ్యోతిని వీక్షించవచ్చును.మకర జ్యోతి దర్శనము తర్వాత అయ్యప్ప స్వామి ఆభరణాల దర్శనము చేసుకోవడం జరుగును.ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరి పేరును చీటి మీద రాసి ఒక డబ్బాలో వేసి చిన్న మణికంఠుడు తోలాటరీతీయడంఫస్ట్,సెకండ్ ,థర్డ్ ,ప్రైస్ వెళ్లిన వారికి ఇవ్వడం జరుగును.ఆ తర్వాత మిగతా ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి కన్సిలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగును ,దేవాలయంలో అయ్యప్ప స్వామి దర్శనము చేసుకున్న తర్వాత ప్రతి ఒక్కరికి తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరుగును ,అయ్యప్ప స్వామి ఆశీర్వాదము తో అయ్యప్ప స్వామి దేవాలయం లో మండల దీక్షలు పూజా కార్యక్ర మాలుఆరోజుముగుస్తాయి.అయ్యప్ప స్వామి దేవాలయము వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవ య్య మాట్లాడుతూ స్వామివారిసేవగత33సంవత్సరాలునుండిసేవచేసుకునేఅవకాశంకల్పిం చినారు.. స్వామి వారి ఆశీర్వాదంతో దేవాలయం కు వచ్చిన భక్తులు కు అయ్యప్పస్వామిఆశీర్వాదంఉండలనిస్వామివారినివేడుకున్నారు.

## నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

**చొప్పదండి, జనవరి 13 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని మంగళవారం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడిగా కల్లెం మనీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంగు సంపత్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మనీష్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.





# రైతు కుటుంబాల శ్రమకు, నిబద్ధతకు లభించిన గుర్తింపు

**కరీంనగర్ డైరీ- చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు**

**కరీంనగర్ జనవరి 13 (ప్రజా జ్యోతి ):** కరీంనగర్ డైరీ రంగంలో తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఇండియన్ డైరీ అసోసియేషన్ సౌత్ జోన్ వారు ఇటీవల ఏర్పాటు చేసిన సదరన్ డైరీ ఫుడ్ కాంకేవ్ 20 26 ప్రోగ్రాంను క్షీర విపుల పితామహుడు స్వర్గీస్ కొరియన్ జన్మస్థలం ఆయన కేరళ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక ఔట్ స్టాండింగ్ డైరీ ప్రొఫెషనల్ అవార్డు 2025 అందజేశారని కరీంనగర్ డైయిరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావు తెలిపారు.కరీంనగర్ డెయిరీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ,"నాకు లభించిన ఈ అవార్డు వ్యక్తిగతంగా నాకు దక్కిన గౌరవం కాదు. కరీంనగర్ డెయిరీతో అనుబంధమున్న లక్షలాది పాడి రైతు కుటుంబాల శ్రమకు, నిబద్ధతకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నాను. రైతుల సంక్షేమమే లక్ష్యంగా, పారదర్శక పాలనతో ముందుకు సాగితే ఏ సంస్థైనా అభివృద్ధి సాధిస్తుందనడానికి కరీంనగర్ డెయిరీ ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది" అని అన్నారు.రోజుకు 12 వేల లీటర్ల పాలసేకరణ నుంచి రెండు లక్షల లీటర్ల స్థాయికి చేరుకోవడం, డెయిరీ టర్నోవర్ రూ.7 కోట్ల నుంచి రూ.450 కోట్లకు పెరగడం వెనుక రైతుల నమ్మకం, ఉద్యోగుల కృషి, పాలవర్గ సభ్యుల సహకారం ఉందని ఆయన పేర్కొన్నారు. "పాడి రైతుల ఆదాయం పెంచడమే మా ప్రధాన లక్ష్యం. అందుకే కళ్యాణ మస్తు, పాడిరైతు బరోసా, పాలనిధి వంటి సంక్షేమ పథకాలు



అమలు చేశాం. పశు ఆరోగ్య శిబిరాలు, వెటర్నరీ అంబులెన్స్, నాణ్యమైన పశుదాణ, సార్టెడ్ సీమెన్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చాం" అని వివరించారు.భవిష్యత్‌లోనూ ఆధునిక సాంకేతికతను వినియోగించి పాలసేకరణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ రంగాల్లో మరింత విస్తరణ చేపడతామని తెలిపారు. "వినియోగదారులకు స్వచ్ఛమైన, నాణ్యమైన పాల ఉత్పత్తులు అందిస్తూ, రైతులకు గరిష్ఠ లాభం చేకూరేలా కరీంనగర్ డెయిరీని దేశంలోనే ఆదర్శ సంస్థగా తీర్చిదిద్దుతాం" అని చలిమెడ రాజేశ్వర్‌రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి శంకర్ రెడ్డి సంస్థల అధ్యక్షులు పాల ఉత్పత్తిదారులు పాల ఉత్పత్తిదారుల పిల్లలు డైరీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# " మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్**

**వెంకటరమణ**


**కరీంనగర్ టౌన్ జనవరి 13 (ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మరియు పిఓ ఎన్సిడి డాక్టర్ ఉమాశ్రీ కలిసి మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. తనఖీ లో హాజరు రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టరు,ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రామిత వ్యాధిగ్రస్తుల వివరాల నమోదు రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను రోజువారి టెంపరేచర్ రికార్డుల నమోదును పరిశీలించారు. ఐఇసి బోర్డును పరిశీలిస్తూ దానిపై ప్రదర్శించిన అధిక రక్తపోటు షుగర్ వ్యాధి మందులకు సంబంధించిన వివరాల స్పెసిమెన్ లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్ వార్డును పరిశీలించి అందులో చికిత్స పొందుతున్న గర్భవతి మహిళను ఆమె ఆరోగ్యం గురించి తెలుకున్నారు .చికిత్స కోసం వచ్చిన అవుట్ పేషంట్లను పలకరిస్తూ వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో



స్క్రీనింగ్ అయిన మహిళలను రీస్క్రీనింగ్ 100% పూర్తి చేస్తూ ఫాలోఅప్ చేయాలన్నారు.ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోపల మరియు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎన్సిడి డాక్టర్ ఉమాశ్రీ, మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సల్మాన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజు నాయక్ మరియు సంబంధిత వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఖిలావనపర్తిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**సర్పంచ్ మోతే కనకయ్య.**




**ధర్మారం,జనవరి13 ( ప్రజా జ్యోతి న్యూస్):** క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజాబాట కార్యక్రమంవిద్యుత్‌శాఖఆధ్వర్యంలోనిర్వహిస్తున్నారు.మండలంలో ని ఖిలావనపర్తి గ్రామంలో సర్పంచ్ మోతే కనకయ్య విద్యుత్ అధికారులతో కలిసి గ్రామంలోని పలు వార్డుల్లో ఉన్న సమస్యలు గుర్తించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనకయ్య మాట్లాడుతూ... గ్రామంలో లూజ్ వైర్ విద్యుత్ స్తంభాలు,ఇండ్ల మీదుగా ఉన్న విద్యుత్ తీగల స్తంభాలు,గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాలు ఎక్కడ అవసరం ఉన్నాయనే ప్రదేశాలు గుర్తించామని అన్నారు.పలు విద్యుత్ సమస్యలను విద్యుత్ అధికారులు పరిష్కరించాలని కోరారు.త్వరలోనే విద్యుత్ సమస్యలు లేకుండా కృషి చేస్తానని ఏ.ఈ. మహిపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతె కావ్య వెంకటస్వామి,వార్డు సభ్యులు సాగంటి కుమార్,తాళ్లపెల్లి భాస్కర్,జెంగిలి గట్టుస్వామి, ఏఎల్ఎం గురువయ్య,సతీష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్**

**ధర్మారం జనవరి13(ప్రజా జ్యోతి న్యూస్):**తెలంగాణ డీజీపీ ఉత్తర్వుల మేరకు ాతీతీఅజవ-ాూ×ఎజు అనే ప్రోగ్రామ్ ని కటికెనపల్లి గ్రామంలో ధర్మారం ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి నిర్వహించారు. దానిలో భాగంగా వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,కారు లేదా వేరే వాహనాలు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకొని డ్రైవ్ చేయాలన్నారు.సెల్ మాట్లాడుతూ,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ వాహనదారులకు సూచించారు.ఎస్ఐ వెంట కానిస్టేబుల్లు సతీష్,భూమయ్య ఉన్నారు.



# ముగ్గుల పోటీలు నిర్వహించిన సర్పంచ్ శ్రీవాణి

**పోటీలో పాల్గొన్న మహిళకు బహుమతులు అందజేత.**



**ధర్మారం జనవరి13(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని శాయంపేట గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో మహిళా మణులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.పెద్ద ఎత్తున మహిళలు హాజరై వివిధ రక రకాల రంగులతో ముగ్గులు వేశారు.తెలంగాణ సాంస్కృతి కి అద్దం పట్టేలా ముగ్గులు వేసిన మహిళా మణులకు బహుమతులు అందజేశారు.మహిళలు ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ శ్రీవాణి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల రజిత రాకేష్,వార్డ్ సభ్యులు పబ్బతి స్వామి, చేనేల్లి సత్తయ్య,బొమ్మగాని సాక్షిత మహేష్,ఆకునూరి మల్లేష్,కాంపెల్లి ఏషమ్మ, ఐలవేణి కనుకమ్మా,కాంపెల్లి కిష్టయ్య,అంగన్వాడీ టీచర్ బద్దం భాగ్యలక్ష్మి,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు ప్రారంభం

**సర్పంచ్ భూక్య సంగీత.**

**ధర్మారం,జనవరి 13(ప్రజాజ్యోతి న్యూస్):** మండలంలోని కొత్తూరు గ్రామంలో సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు.గ్రామంలోని అన్ని వార్డుల్లో జెసిబి సహాయంతో చెత్త తొలగింపు, డ్రైనేజీలు శుభ్రపరచడం,రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులు ముమ్మరం చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం,గ్రామస్తుల మద్దతుతో కొత్తూరు గ్రామ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో రమేష్,ఉప సర్పంచ్ సామల నాగభూషణం,గ్రామ కార్యదర్శి మల్లేశం,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య,వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమం

**కొనరావుపేట: జనవరి.13(ప్రజా జ్యోతి) :** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్ ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. విభిన్న రంగులతో వేసిన ముగ్గులు పండుగ శోభను మరింత పెంచాయి. పోటీదారులను ఉత్సాహపరిచారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఎనగంటి రవళి రెండవ బహుమతి ఆరుకల అనిత మూడవ బహుమతి యాధారవేణి మనీషా కు పోటీలో పాల్గొన్న మహిళ లందరికీ కన్సోలేషన్ బహుమతులు సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి చేతుల మీదుగా అందజేశారు గ్రామంలో సంప్రదాయాలను కాపాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి





సంబరాలను మరింత ఉల్లాసంగా మార్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాలరాజ్ నరేష్ కిరణ్ గౌడ్ లక్ష్మి పద్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# బూడిద రవాణాను అడ్డుకుంటే ఊరుకునేది లేదు

**-24 గంటల్లో చర్యలు తీసుకోవాలి-పార్టీ ఆధ్వర్యంలో రవాణా చేయిస్తాం**

**-బి జె పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల**

**గోదావరిఖని , జనవరి 13(ప్రజా జ్యోతి):** జాతీయ రహదారులకు ఎన్ టి పి సి బూడిదను చట్టబద్ధంగా టెండర్ ను పొందిన వారి ద్వారా బూడిదను వెంటనే సరఫరా చేయాలనీ,బూడిద మాఫియాపై రామగుండం సీపీ చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి కోమల్ల మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ టి పి సి నుంచి కోట్లాది రూపాయల బ్యాంకు గ్యారంటీ ద్వారా టెండర్లను పొందిన వారిని బూడిద ప్లాంట్ లో మిషన్ లు పెట్టి నడుపుకోకుండా సంవత్సరం కాలంగా ఇక్కడ కొందరు బూడిద మాఫియాగా ఏర్పడి టెండర్ పొందిన వారిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. జాతీయ రహదారులకు బూడిద సరఫరా జరుగకుండా చేస్తున్నారని విమర్శించారు. రామగుండం పోలీస్ కమిషనర్ దీనికి అడ్డుకట్ట వేస్తూ బూడిద అక్రమార్కుల పట్ల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 24 గంటలలోపు చట్టబద్ధ టెండర్ పొందిన వారి ద్వారా బూడిదను జాతీయ రహదారులకు సరఫరా చేయాలని లేని ఈ పార్టీ ఆధ్వర్యంలో యాష్ పాండ్ వద్దకు వెళ్ళి బూడిదను టిప్పర్లలో నింపి




పంపిస్తామని తెల్పి ఈ. ఈ విషయం పై రామగుండం సిపి,కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్,సహాయ మంత్రి ప్రహ్లాద్ యశో నాయక్,కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి కిషన్ రెడ్డి,కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. విలేకరుల ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుల్వ లక్ష్మీనర్సయ్య,నాయకులు కొండపర్తి సంజీవ్,మిట్టపల్లి సతీష్,ఐత పవన్ కుమార్,సిలివేరి అంజి,ఈదునూరి చిరంజీవి,5జనగామ శివరామ కృష్ణ,చెన్నూరి రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత ప్రమాదాల నివారణ కోసం అవగాహన కార్యక్రమం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 13:** రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో ప్రాణాలు కోల్పోతున్నాయని, వాటి ప్రభావంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత కోసం పోలీస్ శాఖ నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం పెద్దబొంకూరు గ్రామంలో పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించబడింది. ప్రధాన అతిథులుగా పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, ఎసిపి జీ. కృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో వాహనదారుల తప్పుల వల్ల ఎదురైన ప్రమాదాల, కుటుంబాల ఆర్థిక సమస్యలను పరిశీలించారు. డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసేప్పుడు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించవద్దని, అలాంటి వారికి చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 18 ఏళ్ల




పైబడిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిందిగా సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను నివారించవచ్చని, అందరికీ బాధ్యత అని ంచారు. కార్యక్రమంలో గ్రామస్తులు కూడా ప్రతిజ్ఞ చేశారు. పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్, గ్రామ సర్పంచ్‌లు కాల్వల తిరుపతి, రిబ్బా - సంతోష్, వార్డు సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 13( ప్రజాజ్యోతి):** భూములు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలు మార్గదర్శకాలు




తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సబ్ రిజిస్ట్రార్లను, తహసిల్దార్లను ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రార్లు, తహసిల్దార్లు, సుడా అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. భూముల రిజిస్ట్రేషన్లు, నిషేధిత జాబితా, లేఅవుట్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన విధంగా అన్ని శాఖల వద్ద నవీకరించిన భూముల నిషేధిత జాబితా ఒకే రకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ జాబితా సబ్ రిజిస్టర్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, తహసిల్దార్ స్థాయిలో తప్పక అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ జాబితాకు సంబంధించిన ప్రతిని కార్యాలయాల్లో అందరికీ అందుబాటులో ఉండే చోట ప్రదర్శించాలని తెలిపారు. కొనుగోలు, అమ్మకం దారులు భూముల రిజిస్ట్రేషన్ కు వెళ్లే ముందు తగిన కొన్ని సూచనలను తెలియజేస్తామని, ఈ మార్గదర్శకాలు కొనుగోలు, అమ్మకం దారులు చదువుకునేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఇంటి నెంబరు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తే మున్సిపల్ నుండి జారీ చేసిన ఎన్ఓసి ఉత్తర్వుల్లోని మార్గదర్శకాలు అనుసరించాలని అన్నారు. అక్రమంగా ఉన్న హౌస్ నెంబర్లు ఇప్పటికే రద్దు చేశామని, ఆ జాబితా అన్ని సబ్ రిజిస్టర్ ఆఫీసర్లకు పంపిస్తామని తెలిపారు. రిజిస్టర్ చేసే ముందు రిజిస్ట్రారు ప్రభుత్వ నిబంధనలన్నీ పరిగణలోకి తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ కు ముందు లేఅవుట్ ప్రక్రియను పరిశీలించాలని అన్నారు. ప్రజాసేవలో రెవెన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో సందర్శించాలని. తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా రిజిస్ట్రార్ పాల్గొన్నారు.

# 6 నెలలకోసారి "ఆరోగ్య మహిళ" పరీక్షలు తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 13( ప్రజాజ్యోతి):** మహిళలకు ఆరు



నెలలకు ఒకసారి ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రేకుర్తిలోని పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ దవాఖానాలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా వైద్య పరీక్షలను పరిశీలించారు. పలువురు మహిళలకు బీపీ పరీక్ష చేయించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్య మహిళా వైద్య పరీక్షలు చేయించుకునేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. ఆరు నెలల తర్వాత రెండవ దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బిపి,, షుగర్ వ్యాధి ఉన్నవారికి పల్లె దవాఖానా నుంచి ప్రతి నెలా మందులు అందజేయాలని తెలిపారు. రక్తహీనత ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఐరన్, క్యాల్షియం వంటి మాత్రలు అందజేయాలని, ఐరన్ సమకూరే ఆహారాన్ని సూచించాలని తెలిపారు. గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నాలుగు ఏఎన్ సి పరీక్షలు చేయించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి అవగాహన కల్పించాలని అన్నారు. బాలింతలకు బలవర్ధకమైన ఆహారం సూచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు ఐదు రోజుల సెలవులు

**14 నుంచి 18 వరకు పత్తి క్రయవిక్రయాలు నిలిపివేత**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 13:** భోగి, సంక్రాంతి, కనుమ పండుగల నేపథ్యంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు వరుసగా ఐదు రోజుల సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ యార్డ్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తెలిపారు.భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు బుధవారం, గురువారం, శుక్రవారం రోజుల్లో ఉండగా, శని, ఆదివారాలు సాధారణ సెలవులు కావడంతో ఈ నెల 14 నుంచి 18 వరకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పత్తి క్రయవిక్రయాలు నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.రైతులు ఈ విషయాన్ని గమనించాలని, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ తిరిగి సోమవారం రోజున, అనగా ఈ నెల 19న పునః ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

# క్రీడాలతోనే యువత చెడువ్యసనంలకుదూరం



**వేములవాడ, జనవరి, 13: ప్రజాజ్యోతి..** వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం మల్యాల గ్రామం లో గ్రామ క్రికెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గ్రామంలో ఆటల పోటీలు జరిగాయి...సంక్రాంతి సంబరాలు అంటే క్రీడలే తొలత నాంది పలుకుతాయి. యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్రీడలు జీవితంలో భాగంగా కావాలని యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మల్యాల ప్రీమియర్ సీజల్ టు టోర్నమెంట్ స్పాన్సర్ ఈర్లపల్లి రాజు తో కలిసి గ్రామ సర్పంచ్ మందాల శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ... ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని గ్రామాల్లో నిర్వహించే క్రీడలు యువతను మంచి మార్గంలో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తాయని క్రీడల వల్ల యువత శారీరకంగా, మానసికంగా, ఉల్లాసంగా ఉండి ఐక్యత బలపడుతుందని ఇలాంటి టైర్నమెంట్ స్నేహభావం లో క్రీడా స్ఫూర్తితో జరగాలని అన్నారు. అనంతరం టోర్నమెంట్ స్పాన్సర్ ఈర్లపల్లి రాజు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని టోర్నమెంట్ ద్వారా గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ స్నేహము, ఐక్యత, మరియు ఆరోగ్యకరమైన వాతావరణం పోటీ భావనను మరింత బలపరచడం ముఖ్య ఉద్దేశమని గెలుపు, ఓటములు క్రీడల్లో సహజమని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అబ్రహం,వార్డు సభ్యులు తూం గణేష్, పాటి సుధాకర్, లక్కె సుదర్శన్, స్పాన్సర్స్ చెన్నమనేని మదన్ రావు, గుర్రం శ్రీనివాస్, కొడగంటి గంగాధర్, రహీం పోతరాజు మధు, నీలి మధుపాల్ క్రీడాకారులు యువత పాల్గొన్నారు.

# వికసిద్ భారత్ జీ రామ్ జీ మిషన్ జిల్లా కో కన్వీనర్‌గా డాక్టర్ మహమ్మద్ రఫీ

**మహాముత్తారం,జనవరి 13. ప్రజాజ్యోతిః** పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి మరియు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వికసిద్ భారత్ గ్యారెంటీ రోజు గార్ (విబిజి రామ్ జి) మిషన్ జిల్లా కో కన్వీనర్ గా డాక్టర్ మహమ్మద్ రఫీని నియమించారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు



**కరీంనగర్ టౌన్, జనవరి 13( ప్రజాజ్యోతి)** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు నగరంలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు.
అల్ఫోర్స్ టైనీ టాట్స్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా పోటితత్వాన్ని అలవర్చుకొని విజయం సాధించగలుగుతారని పేర్కొన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రీడలను వివిధ స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినజిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాఠశాలకు చెందిన ఎం. శ్రీ శాన్వి - 60 మీటర్ల పరుగులో మొదటి స్థానం, సిహెచ్ శాన్విక - 300 మీటర్ల పరుగులో మొదటి స్థానం ఌ ఏం.అభినందిత హై జంప్ లో ప్రథమ స్థానం కైవసం చేసుకుందన్నారు. ఈనెల 18వ తేదీ నుండి అదిలాబాద్ జిల్లాలోని ఇందిరా గాంధీ ప్రయోదశి స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గొప్ప విషయమని తెలిపారు. విజేతలకు పుష్పగుచాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ ఘనవిజయం సాధించి జాతీయ స్థాయికి అర్హత సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మంగళపల్లి ఉప సర్పంచ్

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**బీర్ పూర్, జనవరి 13 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్ష క్రీడా పోటీల నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన టార్చ్ ర్యాలీకి బీర్ పూర్ మండల కేంద్రంలో ఘనస్వాగతం లభించింది. ఈ ర్యాలీని మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు క్రీడాకారులు ఉత్సాహంగా ముందుకు నడిపించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం, ఎస్ఐ రాజు, సర్పంచ్ హరీష్, మరియు పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొని క్రీడా జ్యోతికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి సీఎం కప్ ఒక గొప్ప వేదిక అని, యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పీడీ లక్ష్మణ్, పీడీలు మంజులధరణి, అంజయ్య, పీఈటీ ప్రత్యూష, కరాటే మాస్టర్ ప్రవీణ్, మరియు కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహిందర్ పాల్గొన్నారు. వీరితో పాటు పెద్ద క్రీడాకారిణులు, క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# ఘనంగా సాగిన 'సీఎం కప్ష టార్చ్ ర్యాలీ




**బీర్ పూర్, జనవరి 13 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్ష క్రీడా పోటీల నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన టార్చ్ ర్యాలీకి బీర్ పూర్ మండల కేంద్రంలో ఘనస్వాగతం లభించింది. ఈ ర్యాలీని మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు క్రీడాకారులు ఉత్సాహంగా ముందుకు నడిపించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం, ఎస్ఐ రాజు, సర్పంచ్ హరీష్, మరియు పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొని క్రీడా జ్యోతికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి సీఎం కప్ ఒక గొప్ప వేదిక అని, యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పీడీ లక్ష్మణ్, పీడీలు మంజులధరణి, అంజయ్య, పీఈటీ ప్రత్యూష, కరాటే మాస్టర్ ప్రవీణ్, మరియు కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహిందర్ పాల్గొన్నారు. వీరితో పాటు పెద్ద క్రీడాకారిణులు, క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆర్కే నాయుడు కు ఘన సన్మానం

**యువతలో చైతన్యానికి మంతెన సంజీవ్ కృషి అభినందనీయమన్నా ఆర్కే నాయుడు,**



**ఎండపల్లి,జనవరి 13 (ప్రజా జ్యోతి) :** జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ఆర్కే నాయుడును మండలానికి చెందిన రాజారాంపల్లి వార్డు సభ్యులు పవన్ కళ్యాణ్ అభిమాని మంగళవారం రోజున కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆర్కే నాయుడు మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనపై యువతలో మార్పు తెచ్చేందుకు మంతెన సంజీవ్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

# వేములవాడ మున్నూరు కాపు కల్యాణ మండపం నిర్మాణం లో కోయినేని కృషి

**వేములవాడ, జనవరి, 13:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణ మున్నూరు కాపు, కల్యాణమండపం నిర్మాణం కొరకు, సంఘము అధ్యక్షుడు, కోయినేని. బాలయ్య, అవిరామం గా కృషి, ఎంపీ,బండి సంజయ్, ఎమ్మెల్యే,ఆది. శ్రీనివాస్, నిధులు మంజూరు, కుల సంఘము సభ్యులను చేర్పించి,సంఘము కమిటీ పాలక వర్గం ఐక్యత తో కల్యాణ మండపం నిర్మాణం చేశారు వేములవాడ పట్టణలోని సభ్య త్వం తీచుకొనివారు నూతన సభ్యత్వాలనుతీచుకోవాలి.వేములవాడ పట్టణ మున్నూరు కాపుకుల బాంధవులు సహకారం అందించాలని అధ్యక్షుడు కోయి నేని. బాలయ్య కోరారు మున్నూరు కాపు కళ్యాణ



మండపానికి విరాళంఇచ్చినవారు ఆకుల శ్రీనివాస్ – శోభ తండ్రి ఆకుల మల్లయ్య 100000/– ఒక లక్ష రూపాయలు..కోల హరీష్ –రజిత తండ్రి, కోల రాంమూర్తి,పది వేల రూపాయలువిరాళంగా ఇచ్చారు మున్నూరు కాపు అధ్యక్షుడు, కోయినేని. బాలయ్య, పుట్టినరోజు సందర్భంగా వేములవాడ మాజీ వైస్ చైర్మన్, బింగి. మహేష్,గౌరవ అధ్యక్షుడు నామాల. పోచెట్టి, రాష్ట్ర కార్యదర్శి, వరాల.దేవయ్య, కాంగ్రెస్, సీనియర్ నాయకులు చిలుక. రమేష్, మున్నూరుకాపునాయకులు,సోమినేని.మహేష్,ఉప్పుల.దేవరాజ్,ప్రముఖపాత్రికేయుడు చేకూర్తి.నవీన్, సన్మానం చేశారు.

# కాపులపల్లి గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

**టాస్ వేసి ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి 13:** పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మ్యాదరవేణి మల్లేష్ యాదవ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కబడ్డీ టోర్నమెంట్‌ను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఆయన స్థానిక నాయకులతో కలిసి టాస్ వేస్తూ టోర్నమెంట్ ప్రారంభించి పాల్గొన్న యువతను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు. టోర్నమెంట్ ద్వారా గ్రామస్థులలో క్రీడా చైతన్యం పెరుగుతుందని, యువతను ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలలో భాగస్వామి చేసేందుకు ఇది ఒక మంచి అవకాసమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, క్రీడా కార్యక్రమాలు యువతలో శారీరక, మానసిక పరిపూర్ణత కోసం కీలకమని, గ్రామ సమాజం ఏకత్వంతో పాల్గొనడం ప్రశంసనీయమని గుర్తు చేశారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలి

**-సీటు బెల్టు, హెల్మెట్ ధరించి -వాహనాలు నడపాలి లేనిచో చాలన్లు వేధించబడతాయి**

**-ముత్తారం ఎస్ఐ రవికుమార్**

**ముత్తారం,జనవరి 13(ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి ముత్తారం ఎస్ఐ రవికుమార్ తెలిపారు.మంగళవారం ఓడేడ్, మచ్చుపేట గ్రామంలో రోడ్డు భద్రత నియమాలపై ఎస్సై రవికుమార్ ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్. ఐ రవి కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా వాహనదారులు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశం, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల పాటిస్తు వాహనాలను నడపాలనే విషయాలపై ప్రజలకు అవగాహన చేశారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా




ప్రాణం ఖరీదు చాలా విలువైనది కుటుంబ బాధ్యతలు మన పైన ఉంటాయి కనుక రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా భద్రత నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతగా వాహనాలు నడిపే వారిపైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామారావు, కానిస్టేబుల్ రాజు కుమార్, హెూంగార్డ్ వెంకటేశ్వర్లు, రాజు, మచ్చుపేట ఉపసర్పంచ్ దొంతుల రాకేష్, వార్డు సభ్యుడు కలవేన దేవరాజు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# జిల్లా ఎస్పీ చేతుల మీదుగా దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

**శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ పిలుపు**

**వేములవాడ, జనవరి, 13:ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లె గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ దుబ్బ రాజన్న స్వామి వారి మాఘ అమావాస్య జాతర ఈ నెల జనవరి 17, 18 తేదీలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో జాతర పోస్టర్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారు తన చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే సాంప్రదాయ జాతరలు మన సంస్కృతి, సంప్రదాయాలకు





ప్రతీకగా నిలుస్తాయన్నారు. జాతర సమయంలో భక్తులు శాంతియుతంగా పాల్గొని పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.మాఘ అమావాస్య జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు, బోనాలు, గ్రామ దేవతకు నైవేద్యాల సమర్పణ జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని పేర్కొన్నారు.

# ముగ్గుల పోటీలతో మురిసిన బొంపల్లి

**సర్పంచ్ దాడి మౌనిక ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 13:** పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగకు ఘనవాతావరణం ఏర్పడింది. గ్రామ సర్పంచ్ దాడి మౌనిక సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మహిళల నుండి విశేష స్పందన లభించింది. రంగురంగుల ముగ్గులతో గ్రామం మొత్తం హరివిల్లులా మారింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఏపీఎం శాంతి శైలజ హాజరై పాల్గొన్న మహిళలను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంబాల రాజు, వార్డు సభ్యులు అరికిల్ల లింగయ్య, సాయికృష్ణ, మణిమేఘుల, సంఠన్ కార్, అమరేందర్, పుష్పలత, సరిత, సతీష్, సాగర్ తదితరులు పాల్గొని సంబరాలను మరింత ఉల్లాసంగా మార్చారు.

# “గంజాయి వద్దు.. గ్రౌండ్ ముద్దు”యువతకు దిశానిర్దేశం

**క్రీడలతోనే ఆరోగ్యకర సమాజం -- రోడ్డు భద్రత మాసోత్సవాల్లో సందేశం**

**హుజూరాబాద్ ఏసీపీ మాధవి**





**జమ్మికుంట, జనవరి 13 ( ప్రజాజ్యోతి ):**యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని హుజూరాబాద్ ఏసీపీ మాధవి పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఇల్లందకుంట మండలం సిరిసేడులో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ఘనంగా ప్రారంభించారు. మండలంలోని గ్రామాల నుండి 13టీమ్స్ తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ.. “గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. వాటికి దూరంగా ఉండి క్రీడలను అలవర్చుకుంటే శారీరకంగా, మానసికంగా బలంగా ఎదగవచ్చు” అని సూచించారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. యువత క్రీడల్లో రాణిస్తే నేరాల వైపు వెళ్లే అవకాశం తగ్గుతుందని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఏసీపీ మాధవి జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై క్రాంతి కుమార్ లతో కలిసి స్వయంగా క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. పోలీసు అధికారులు మైదానంలో యువతతో కలిసి ఆటలో పాల్గొనడం చూసి క్రీడాకారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు... మండల క్రికెట్ టోర్నమెంట్ ఇంచార్జ్ లు కంపేట సంతోష్, రేనుకుంట్ల అంజి,రాం విష్ణు వివిధ గ్రామాల క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్**

**ఎండపల్లి జనవరి 13, (ప్రజా జ్యోతి):**
రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది, అని రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ అన్నారు, జగిత్యాల జిల్లా ఎస్పీ.అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన (అరైవ్ అలైవ్ )రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంను వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ మండలంలోని రాజారంపల్లి వార సంతలో మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు, ముఖ్యంగా హెల్మెట్ ,సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనం,,అధిక వేగం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం చేయకూడదని వివరించారు. రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు తమ కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదానికి గురయ్యే ఇతరుల ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రమాదాల నివారణ అత్యవసర సమయంలో




తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించటం జరిగింది,అందరూ విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, రోడ్డు భద్రతను సామూహిక బాధ్యతగా తీసుకుని అరైవ్ అలైవ్ లక్ష్యాన్ని సాధించాలని విజ్ఞప్తి చేశారు ,ఈ కార్యక్రమంలో వ్యాపారులు, కొనుగోలుదారులు, వాహనదారులు , గ్రామ ప్రజలు వెల్గాటూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యం-బాలుడి ప్రాణాలతో చెలగాటం

**- కొడిమ్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రేబిస్ టీకా వ్యవహారంపై రచ్చ**

**- స్టాక్ ఉన్న లేదని చెప్పిన సిబ్బంది- రెండో డోస్ కోసం తిరగాల్సి వచ్చిన బాధిత కుటుంబం**

**- కమ్యూనికేషన్ గ్యాప్ అని చెప్పిన డాక్టర్-నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

కొడిమ్యాల,జనవరి 13,(ప్రజాజ్యోతి):
కుక్క దాడిలో బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన చీకట్ల రిషివర్ధన్ అనే బాలుడిపై ఈ నెల 9న కుక్క దాడి చేసింది.ఈ ఘటనలో బాలుడికి తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం కొడిమ్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అక్కడ ప్రాథమిక చికిత్సతో పాటు రేబిస్‌కు సంబంధించిన ఫస్ట్ డోస్ ఇంజక్షన్ వేశారు.రెండవ డోస్ కోసం 13వ తేదీన రావాలని వైద్య సిబ్బంది సూచించారు.సూచించిన తేదీన మళ్లీ ఆసుపత్రికి మంగళవారం వెళ్లిన కుటుంబ సభ్యులకు సెకండ్ డోస్ ఇంజక్షన్ స్టాక్ లేదని అక్కడి సిబ్బంది తెలిపారు.దీంతో బాలుడి కుటుంబం తీవ్ర ఆందోళనకు గురై అత్యవసర పరిస్థితి కావడంతో సిబ్బంది జగిత్యాలకు వెళ్లాలని సూచించగా,కుటుంబ సభ్యులు మల్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడ సెకండ్ డోస్ టీకా




వేయించుకున్నారు.అయితే మల్యాల ఆసుపత్రి వైద్యులు,కొడిమ్యాల ఆసుపత్రిలో స్టాక్ ఉన్నప్పటికీ ఇక్కడికి ఎందుకు వచ్చారు అని ప్రశ్నించడం గమనార్హం.దీంతో కుటుంబ సభ్యులు నేరుగా కొడిమ్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య సిబ్బంది మరియు డాక్టర్‌ను నిలదీశారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ స్పందిస్తూ కమ్యూనికేషన్ గ్యాప్ వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అంగీకరించారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని కుటుంబానికి హామీ ఇచ్చారు.ఈ ఘటనపై స్పందించిన కొడిమ్యాల మండల కేడీసీసీ మాజీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి అంజయ్య గౌడ్,నాచుపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు వడ్లకొండ దశరథం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే ప్రజలకు సరైన వైద్యం ఎలా అందుతుందని ప్రశ్నించారు.నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై సంబంధిత శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# కుటుంబ సమేతంగా వీరభద్ర స్వామినీ దర్శించుకున్న డిడిఎన్ అర్చక సంఘం అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి,

**ఎండపల్లి, జనవరి 13, (ప్రజా జ్యోతి):**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ఉండేడ గ్రామానికి చెందిన ఉమ్మడి వెల్గటూర్ మండల డిడిఎన్ ధూప దీప నైవేద్య ఆలయాల అర్చక సంఘం అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి, కుటుంబ సమేతంగా కొత్త కొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు,దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ వీరభద్రుని ఆశీర్వాదం వల్లే డిడిఎన్



ధూప దీప నైవేద్య ఆలయాల అర్చక సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవం అయ్యానని,అందుకే స్వామివారి దర్శించుకోవడం జరిగిందని, ఆ స్వామివారి దయతో మండల ప్రజలంతా,సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామి వారిని వేడుకున్నారు,,

# కలప అక్రమ రవాణా గుట్టు రట్టు

**కొడిమ్యాల అటవీశాఖ పరిధిలో రూ.80వేల విలువైన కలప స్వాధీనం**

**పారిపోయిన నిందితుల కోసం గాలింపు**



**కొడిమ్యాల,జనవరి 13,(ప్రజాజ్యోతి):**
అక్రమంగా తరలిస్తున్న అక్రమ రవాణాను అటవీ శాఖ అధికారులు పట్టుకున్న ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది.స్థానిక అటవీశాఖ అధికారి గులాం మొయినుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల అటవీ శాఖ పరిధిలో సోమవారం రాత్రి పెద్దఎత్తున అక్రమంగా తరలిస్తున్న దమ్మయ్యపేట గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు కొడిమ్యాల రేంజ్ పరిధిలోని దమ్మయ్యపేట,నూకలమర్రి,ఫాజుల్నగర్ గ్రామాల అటవీ ప్రాంతంలో టేకు చెట్లను నరికి నాలుగు ఎడ్ల బండ్లపై కలపను తీసుకొని వేములవాడ వైపు తరలిస్తుండగా సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది వారిని వెంబడించగా వేములవాడ మండలం నమిలిగుండుపల్లి గ్రామం శివారులో అటవీశాఖ సిబ్బందిని గమనించి ఎడ్లను తీసుకొని కలపను అక్కడే వదిలి పారిపోయినట్లు వారు తెలిపారు.అక్కడి నుండి బండ్లతో సహా 76 టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నామని,వాటి విలువ 80 వేల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.పారిపోయిన వ్యక్తులను గుర్తించామని త్వరలోనే వారిని పట్టుకుని చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ తెలిపారు.డిప్యూటీ రేంజర్ ముషీర్,మౌనిక,బీట్ ఆఫీసర్ అశ్విని,ప్రవీణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య ధన్వాంతరీఆలయాన్ని సందర్శించిన హెూమియో వైద్య విద్యార్థులు

**జగిత్యాల టౌన్,జనవరి 13,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణం లోని శ్రీ ధన లక్ష్మి సమేత సూర్య ధన్వాంతరీ దేవాలయానికి హైదరాబాద్ లోని హెూమియో,మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్,డాక్టర్స్ సందర్శించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా.కత్తి శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ ప్రాచీన వైద్యుల బొమ్మలను చూపిస్తూ వారి గురించి వివరించారు.ప్రకృతిలో లభించే ప్రతి ఆకు, బెరడు, వేరు, పువ్వు, కాయ, పండు ప్రతి ఒక్కటి వైద్యానికి పనికివస్తాయని చెప్పారు.దీర్ఘ వ్యాదులను సైతం నయం చేసేదే హెూమియో మందులని చెప్పారు. సీజనల్ వ్యాధుల నివారణకు హెూమియో మందులు అత్యంత అవసరమని చెప్పారు.ఈ సందర్శనలో డాక్టర్ విద్యను అభ్యసిస్తున్న పడాల రిషిత, అనగళ్ల ప్రగ్యశ్రీ, గుగులోతు హారిక, అడ్ల సాయిశ్రీ, తమ్మల పల్లవి, సన్నేళ్ల ఐశ్వర్య, ఆఫ్జల్, చైతన్య, సుకేష్. అనే వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండర్ డా. వడ్లగట్ట రాజన్న, అధ్యక్షులు ముత్యాల రామలింగారెడ్డి, ట్రస్టీ గట్టు రాజేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, సహ కార్యదర్శి భారతాల రాజసాగర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# బీర్ పూర్ లో రోడ్డు భద్రత వారోత్సవాలు ప్రారంభం

**-రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత-హెల్మెట్ తప్పనిసరి అన్న ఎస్సై ఎస్. రాజు**

**బీర్ పూర్, జనవరి 13 (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బీర్ పూర్ మండలంలో 'అరైవ్ అలైవ్' (సజీవంగా చేరుకోండి) రోడ్డు భద్రత కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. జగిత్యాల డీఎస్పీ శ్రీ రఘు చందర్ సూచనలతో, రూరల్ సీఐ డి. సుధాకర్ పర్యవేక్షణలో బీర్ పూర్ ఎస్సై ఎస్. రాజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ.. నేటి నుంచి 10 రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. "ప్రతి వాహనదారుడు తమ ప్రాణరక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. అతివేగం, అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిలిస్తాయి" అని ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ మండల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామస్తులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రాబోయే పది రోజుల పాటు గ్రామగ్రామాన ఈ చైతన్య కార్యక్రమాలు కొనసాగుతాయని పోలీసులు వెల్లడించారు.




# మేడిపల్లిలో ఎమ్ పి ఎల్-9 గ్రామ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**మేడిపల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి):** మేడిపల్లి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఎమ్ పి ఆల్-9 గ్రామ క్రికెట్ టోర్నమెంట్ను వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చెల్మెద లక్ష్మీ నరసింహారావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మైదానంలో స్వయంగా టాస్ వేసి టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాలు వెలికి తీయడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ఉత్సాహం పెరుగుతాయని, గ్రామాల్లో ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సర్పంచి మకిలి దాసు, మేడిపల్లి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దేశవేని కృష్ణ, ఉప సర్పంచి తోపారపు అర్జున్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు మోతె చారిబాబు, గాడిపెల్లి బాబు, పంచారి రాజశేఖర్, మేకలా రంజిత్, దోజ్ రాకేష్, కేతావేణి రాజేష్, తునికి రాజు, భూమల్ల మల్లేష్ తదితరులు హాజరయ్యారు. కోఆప్షన్ సభ్యులు నీలం నవీన్, ఆర్మూరి హరీష్, ఎమ్.డి. ఆన్వర్ పాల్గొన్నారు. టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలను ఎమ్.డి. మోహీన్, నాగరాజ్, రామస్వామి, ఎమ్.డి. సాజిత్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌తో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. నిర్వాహక బృందాన్ని స్థానిక ప్రజలు అభినందించారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల టౌన్, జనవరి 13,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం శ్రీ కోదండ రామాలయం సన్నిధిలో మంగళవారం రోజున సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగువారి ప్రత్యేక పండుగలలో ఒకటి. సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గులు బొబ్బమలు పిండి వంటకాలు పతంగులు గుర్తుకు వస్తాయని అన్నారు. ఇది ప్రకృతిని, వ్యవసాయాన్ని, కుటుంబాన్ని, సంప్రదాయాలను ఒకే చోట కలిపే పండుగ. ఈ మూడు రోజుల పండుగ అందరికి సుఖం, సంతోషం, ఆరోగ్యం మరియు సౌభాగ్యం అందించాలని, ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, శుభ భవిష్యత్తును అందించాలని మనసారా ఆకాంక్షిస్తూ జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మహిళలు అనురాధ ముప్పల జలజ రజిత దీక్షిత భారతి రూప సంధ్య సంధ్య స్పందన నాగరాణి సరోజ శైలజ కవిత సునీత రాణి మంజుల అరుణ లక్ష్మీ భార్గవి కృష్ణవేణి లావణ్య శ్రీదేవి శ్వేత కళావతి గాయత్రి శిరీష శ్రీమేధ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్, జనవరి 13,ప్రజాజ్యోతి:** జగిత్యాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం మంజూరు అయిందని అని మినీ స్టేడియం మంజూరు అయిందని మంజరైన విద్య సంస్థలు, స్టేడియానికి స్థలం ఇంకా గుర్తించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో అదేవిధంగా ముఖ్య మంత్రి కార్యాలయం తో ఫోన్ లో మాట్లాడి చల్గల్ లో వాలంతరి భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం ,స్టేడియం ఏర్పాటు చేయడానికి త్వరగా స్థలం గుర్తించాలని మంత్రి ని కోరడం జరిగింది అని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో 230 పడకల ఆసుపత్రి 204 కోట్ల తో మంజూరు కాగా టెండర్ ప్రక్రియ పూర్తి అయి అగ్రిమెంట్ కూడా అయిందని, క్రిటికల్ కేర్ ఆసుపత్రి పనులు పూర్తి అయ్యాయని వాటి భూమిపూజ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తో మాట్లాడి అభివృద్ధి పనులకు జగిత్యాల రావాలని కోరారని, ఈ సందర్భంగా త్వరిత గతిన స్పందించి చొరవ తీసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.



# అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి

**మేడిపల్లి జనవరి 13 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని గౌరవ డిజిపి శివధర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గౌరవ ఎస్ పి అశోక్ కుమార్ గారి సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈనెల 13 నుండి 24 తేదీ వరకు పది రోజులు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ చేపట్టనుంది. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎంపీడీవో అంజుమ పాల్గొని రోడ్డు భద్రత విషయంలో పోలీసు వారి సూచనలు తప్పక పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎస్సై మాట్లాడుతూ తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని డిజిపి గారి మంచి ఆలోచనల తోటి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముఖ్యంగా యువత తాగి వాహనాలు నడపడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల చాలామంది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఇంత మంచి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిన్న హైదరాబాదులో స్టార్ట్ చేయడం జరిగింది. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించి మన మండలంలో ఇలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.




# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా కొండూరి రాజేష్

**కొడిమ్యాల,జనవరి 13,(ప్రజాజ్యోతి):** మల్యాల,కొడిమ్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొండూరి రాజేష్ నియమితులయ్యారు.

ఈ మేరకు వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సురేంద్ర మోహన్ ఉత్తర్వులు జారీచేశారు.



ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నియామకానికి కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడే భోగి...

**జగిత్యాల టౌన్, జనవరి 13,ప్రజాజ్యోతి:**



తెలుగు రాష్ట్రాల ప్రజలు జరుపుకొనే ముఖ్యమైన పండుగ సంక్రాంతి పండగ ఒకటి ఈ పండుగను మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఘనంగా జరుపుకొంటారు. ఈ మూడు రోజుల్లో తొలి రోజును భోగి పండుగగా రెండో రోజును మకర సంక్రాంతి పండుగగా మూడో రోజును కనుమ పండుగగా పిలుస్తారు. శాస్త్రోక్తంగా భోగి పళ్లు ఎందుకు పోయాలోతెలుసుకుందాంసంక్రాంతి వేడుకులలో భాగంగా ఒక ముఖ్యమైన వేడుక భోగి పళ్ళ సంబరం.సంక్రాతి సంబరాలలో మొదటి రోజు వచ్చే పండుగ భోగితెలుగు రాష్ట్రాల లోని ప్రజలు భోగి పండుగ రోజు ఆచరించే ప్రధానమైన ఆచారాల్లో భోగి మంటలు వేయడమే కాకుండా భోగి పళ్లు పోయడం కూడా ముఖ్యమైనది అయితే ఈ భోగి పళ్లు ఎలా అంటే అలా కాకుండా శాస్త్రోక్తంగా ఎలా పోయాలో ఇప్పుడు తెలుసుకుందాం భోగి పళ్ళ సంబరం పురాణాల ప్రకారం భోగి రోజున రేగు పండ్లను శ్రీమన్నారాయణుడి స్వరూపంగా భావిస్తారు. భోగి పండ్లను చిన్న పిల్లల మీద పొస్తే శ్రీమహావిష్ణువు ఆశీర్వాదంలో బాలారిష్టాలతో పాటు, ఇతర అన్నిదోషాలు పోతాయని పండితులు చెబుతున్నారు. సంక్రాంతి అంటే సూర్యుడికి సంబంధించిన పండుగ రేగుపండ్లు ఎరుపురంగులో, గుండ్రంగా ఉంటాయి. అందువల్ల విష్ణుమూర్తి, సూర్యుడి ఆశీస్సులు పిల్లలకు లభిస్తాయని నమ్ముతారు. అందుకే పిల్లల నెత్తి మీద భోగి పండ్లను పోసే ఆచారాన్ని సంప్రదాయాన్ని ఇప్పటికీ పాటిస్తూనే ఉన్నారు. ఈ భోగి పండుగ రోజు ఉదయం కానీ సాయంత్రం కానీ పెద్దలు తమ ఇంట్లోని ఐదు నుండి పన్నేడు సంవత్సరాల లోపు చిన్నారుల తలపై రేగుపళ్లు పోస్తారు. వీటినే భోగి పళ్లు అంటారు. ఈ భోగి పండ్ల కోసం రేగు పండ్లు, చెరుకు గడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలు,బియ్యం పిండి తో చేసి నూనెలో వేయించిన రేగు పండ్ల ఆకారంలలో చేసినవి వేయించి చేసినవి తీసుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శనగలు, చిటికెడు పసుపు, కొన్ని బియ్యం కూడా కలుపుతారు.

ఈ భోగి పండుగ రోజున ఉదయం కానీ సాయంత్రం పూట గాని చుట్టుపక్కల ఉండే పెద్దవాళ్లను పిలిచి వారితో పిల్లలకు దిష్టి తీయిస్తారు గుప్పిట నిండా భోగి పళ్లు తీసుకుని మూడుసార్లు పిల్లల చుట్టూ తిప్పి బోగిని జరుపుకుంటారు అలాగే చుట్టూ ప్రక్కల వచ్చిన వారితో పిల్లల తలపై పోసి వారితో పిల్లలకు హారతి ఇచ్చి, దిష్టి తీయిస్తారు. పిల్లలకు భోగిపండ్లు ఎందుకు పోస్తారు.రేగు పళ్లను పిల్లల తల మీద పోయడం వల్ల శ్రీమన్నారాయణుడి దివ్య ఆశీస్సులు లభిస్తాయని భావిస్తారు. భోగి పండ్లు పోయడం వలన పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోతుంది. తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాని ప్రేరేపితం చేస్తే పిల్లల్లో జ్ఞానం పెరుగుతుంది. రేగు పండ్లను బదరీఫలం అని కూడా పిలుస్తారు. సూర్యభగవానుడి ఆశీస్సులు పిల్లలకు లభించాలనే సూచనగా ఈ భోగిపండ్లను పోస్తారు. కౌమర్యంలోకి అడుగు పెట్టడానికి ముందే అంటే 12 ఏళ్లలోపు చిన్నారుల తలపై భోగి పండ్లను పోయవచ్చును. భోగి పండ్లును రేగు పళ్లను అర్కఫలాలు అంటారు. ఈ భోగి రోజు భోగి మంటల ద్వారా మనలో ఉన్న చెడును, బద్ధకాన్ని భోగిమంటల్లో వేసి ఇవాల్టి నుంచి కొత్త జీవితాన్ని ప్రారంభిస్తామని కోరుకుంటారు. గుప్పిట నిండా భోగి పళ్ళుని తీసుకుని, మూడుసార్లు పిల్లల చుట్టూ తిప్పి వారి తల మీదుగా పోస్తారు.

## నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే సి పి ఏం అభ్యర్థులను గెలిపించండి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**

**నర్సంపేట జనవరి 13 (ప్రజా జ్యోతి):**



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోని ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.. అధికారం కోసం మాత్రం ప్రత్యేక దృష్టి పెట్టి డబ్బులు ఇతర ప్రలోభాలతో ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం నర్సంపేట మున్సిపాలిటీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు అధ్యక్షతన గ్రీన్ రిసార్ట్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ పాలకుల విధానాలతో వ్యవసాయం దివాలా తీసి గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని ఈ గ్రామంలో పట్టణాల్లో జనాభా పెరిగిపోతుందని అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణ ప్రజలను ఆదుకోవడంలో గడిచిన 10 సంవత్సరాలు పాలక పార్టీలు విఫలం అవుతున్నాయని, అందులో భాగంగా నర్సంపేట గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయిన వార్డుల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ప్రభుత్వ అసైన్డ్ స్థలాల్లో పేదలు దశాబ్దాల తరబడి నివాసముంటున్న రెగ్యులరైజ్ చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతులు ఇంటి నెంబర్లు కావాలంటే అనేక ఇబ్బందులు పెడుతున్నారని అండర్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాలు పడితే చెరువులను తలపించేలా రోడ్లన్నీ జలమయంగా మారుతున్నాయని వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించి ఖర్చు చేస్తున్నామని మాటలు చెప్పిన గత ప్రభుత్వాలు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు, అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా నర్సంపేట పట్టణ అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,మాదన్నపేట నాగూర్లపల్లె ముతోజిపేట మహేశ్వరం రాజ పల్లె ,రాములు నాయక్ తండా, పర్శనాయక్ తండా గ్రామాలను ఎక్కువగా అభివృద్ధి చేయాలని అన్నారు , విలీనం చేసిన ఆయా గ్రామాల ఉనికిని ప్రశ్నార్థకం చేశారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించకుండా చేసి ఆయా గ్రామాల ఉపాధిని కొల్లగొట్టారని ఆరోపించారు. ఆ గ్రామాలకు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు , ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ విలువలు కలిగి నీతి నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించుకుంటే తప్ప అభివృద్ధికి బాటలు పడవని ఆ దిశలో సీపీఎం కృషి చేస్తున్నదని పార్టీ ప్రభావం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి,పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్,పట్టణ కమిటీ సభ్యులు బెంబేలి మలాలరావు, కట్కూరు శ్రీనివాస్ రెడ్డి బుర్రి ఆంజనేయులు,ఎండి ఫరీదా, వజ్జంతీ విజయ,ఉదయగిరి నాగమణి,రుద్రరాపు లక్ష్మీ, కలకోటి అనిల్,బిట్ర స్వప్న,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్తు లైను కు శంకుస్థాపన చేసిన సర్పంచ్

**గ్రామంలో ముమ్మ రంగ పారిశుద్ధ్య పనులు**

**బాధ్యతలు చేపట్టిన రోజునుండి అభివృద్ధికి నిరంతర కృషి**

**గ్రామ సర్పంచ్ రాపాక పద్మ**



**రాయపర్తి జనవరి 13 ప్రజా జ్యోతి:**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రాపాక పద్మ సోమవారం నూతన విద్యుత్ లైన్ మరియు అంగడి ప్రాంగణంలో ఉన్న వాటర్ ట్యాంక్ పక్కన చెట్లను తొలగించి పరిశుభ్రం చేయించిన గ్రామ సర్పంచ్ కాట్రపల్లి బస్ స్టాప్ నుండి దుర్గమ్మ తల్లి ఆలయం వరకు నూతన విద్యుతు లైన్ కు శంకుస్థాపన చేసి అట్టి పనులకు వెంటనే శ్రీకారం చుట్టి ఎన్నో ఏండ్ల ప్రజల కోరిక నెరవేర్చడం జరిగింది దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో వెలుగులు నింపుతానని అన్నారు. అదేవిధంగా అంగడి ప్రాంగణంలో ఉన్న వాటర్ ట్యాంక్ పక్కన చెట్లు పెరిగి చాలా సమస్యగా మారింది వాటర్ ట్యాంక్ కింద నీరు నిల్వ ఉండి దోమలు మరియు దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. వెంటనే అక్కడ ఉన్న చెట్లను తొలగించి వాటర్ ట్యాంక్ చుట్టూ పరిశుభ్రం చేయించి సమస్యను పరిష్కరించడం జరిగింది. గ్రామ ప్రజల సహకారంతో ఇంకా మరెన్నో అభివృద్ధి పనులు చేస్తానని హామీ

## నల్లబెల్లిలో గ్రామైక్య సంఘాల సమావేశం

**ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ**






**నల్లబెల్లి, జనవరి 13 ( ప్రజా జ్యోతి ):**నల్లబెల్లి మండల కేంద్రంలో మంగళవారం జయశ్రీ, భరతమాత, ఉషోదయ గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ప్రథమ పౌరురాలు, సర్పంచ్ నాగెల్లి జ్యోతి, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు ఈసీ సభ్యులు కలిసి సర్పంచ్, ఉప సర్పంచ్. కార్యదర్శిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా, జయశ్రీ గ్రామ సంఘంలో సభ్యులుగా ఉంటూ ఇటీవల మృతి చెందిన పత్తి సమ్మక్క, మడిపెద్ది సరస్వతి కుటుంబాలకు భీమా ధీమాను అందించారు. వారి నామినీలకు ఒక్కొక్కరికి రూ. 50,000 చొప్పున, మొత్తం లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కులను సర్పంచ్ నాగెల్లి జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ఆపద సమయంలో సంఘ సభ్యుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ నగదు ఎంతో ఆసరాగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ యాకూబ్, గ్రామ సంఘ సహాయకులు వివో ఏ రవీందర్, ప్రసాద్, అరుణ, వివిధ సంఘాల ఈసీ సభ్యులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.